TGTEL/25/A3750

... నిజమే ...

# నిజాయితీ

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

"నిజాయితీ" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.



ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య సంపుటి 1 సంచిక 43 ప్రింటర్ : గుండూర్ శ్యామ్ . మంగళవారం 30 డిసెంబర్ 2025 వెల 4:00

## యూరియా సరఫరాపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలి.

### - రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, డిసెంబర్ 29 (నిజాయితి) :**
హైదరాబాద్ డిసెంబర్ 29 ( నిజాయతి): రానున్న యాసంగి పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు సకాలంలో అందేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.
సోమవారం అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావుతో కలిసి యూరియా, ఎరువుల లభ్యతపై అన్ని జిల్లాల కలెక్టర్లతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో పంట సాగుకు అవసరమైన యూరియా నిల్వలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. యాసంగి సాగుకు సంబంధించి రాబోయే రోజుల్లో యూరియా సరఫరాపై కలెక్టర్లు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. మండల స్థాయిలో యూరియా స్టాక్ వివరాలను నిరంతరం పర్యవేక్షించి, అవసరం ఉన్న ప్రాంతాలకు వెంటనే సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేటు డీలర్ల వద్ద ఉన్న యూరియా స్టాక్ సక్రమంగా విక్రయాలు జరిగేలా చూడాలని, ప్రస్తుతం అందుబాటులో ఉన్న నిల్వలను పూర్తిస్థాయిలో రైతాంగానికి వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు.
జిల్లాలో ఎక్కడా రైతులు అధైర్యపడకుండా పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని కోరారు. రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా యూరియా సరఫరాకు సంబంధించి ప్రత్యేక యాప్ అందుబాటులోకి రానున్న నేపథ్యంలో, రైతులకు ఆ యాప్‌పై పూర్తి స్థాయి అవగాహన కల్పించాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు.
నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ, జిల్లాలో రైతాంగానికి అవసరమైన యూరియా సరఫరా కోసం జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు చేపట్టినట్లు మంత్రికి వివరించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో ఎక్కడా యూరియా కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.
ప్రతిరోజు ఉదయం గం. 6.00 గంటల నుంచే యూరియా విక్రయాలు ప్రారంభించి, రైతులు క్యూ లైన్లలో నిలబడకుండా చర్యలు చేపడతామని



కలెక్టర్ తెలిపారు. అవసరమైన చోట అదనపు విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసి రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని పేర్కొన్నారు.
ప్రతి విక్రయ కేంద్రం వద్ద తాగునీటి వసతి, షామియానాలు, కుర్చీలు ఏర్పాటు చేసి అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తూ యూరియా సరఫరా సజావుగా జరిగేలా చర్యలు తీసుకుంటామని మంత్రికి హామీ ఇచ్చారు.

## నేటి నుండి శ్రీశైలంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవం




**శ్రీశైలం, డిసెంబర్ 29 (నిజాయితి) :**
శ్రీశైలం, డిసెంబర్ 29 (నిజాయితి): డిసెంబరు 30న ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైల క్షేత్రంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు దేవస్థాన అధికారులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.
ఈ సందర్భంగా వేకువజామున శ్రీ స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులకు ఉత్తరద్వార దర్శనం, రావణవాహన సేవ నిర్వహించనున్నారు. ఉత్సవ మూర్తులను ఆలయ ముఖ మండపంలోని ఉత్తరద్వారం నుంచి బయటకు తీసుకువచ్చి, ఆలయ ఉత్తరభాగంలో రావణవాహనంపై ఆశీనులను చేసి ప్రత్యేక పూజలు నిర్వహించబడతాయి.
ముక్కోటి ఏకాదశి రోజు ఉదయం గం. 3.00లకు ఆలయ ద్వారాలు తెరవబడతాయి.
మంగళ వాయిద్యాల అనంతరం గం. 3.30 లకు స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహిస్తారు. అనంతరం శ్రీస్వామి-అమ్మవార్లకు ప్రాతఃకాల పూజలు జరిపి, గం. 4.30లకు స్వామివారికి, తరువాత అమ్మవారికి మహా మంగళ హారతులు నిర్వహిస్తారు.
ఉదయం గం. 5.30లకు రావణవాహన సేవ జరిపించిన అనంతరం శ్రీ స్వామి%-%అమ్మవార్ల గ్రామోత్సవం నిర్వహించ బడుతుంది. గ్రామోత్సవం పూర్తయ్యాక ఉదయం గం. 6.00ల తరువాత భక్తులకు దర్శనాలు మరియు ఆర్జిత సేవలు ప్రారంభమవుతాయి.
ముక్కోటి ఏకాదశి సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున దేవస్థానం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### పలు సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి, డిసెంబర్ 29 (నిజాయితి) :**
తెలంగాణ రాష్ట్ర శీతాకాల అసెంబ్లీ సమావేశంలో వనపర్తి నియోజకవర్గంలోనీ పలు సమస్యలను సభా దృష్టికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తీసుకెళ్లారు. ప్రధానంగా వనపర్తి మండలం నాగవరం, రాజనగరం గ్రామ శివారులలోని రెవిన్యూ భూములకు సంబంధించిన కొన్ని సర్వేనెంబర్లు పొరపాటున దేవాదాయ భూములుగా నమోదై ఉన్నాయని వాటిపై దేవాదాయ మరియు రెవెన్యూ శాఖల అధికారులు సంయుక్త సమావేశ నిర్వహించి సమస్య పరిష్కరించాలని కోరారు. వనపర్తి బైపాస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన సమస్య సైతం ఈ రెండు శాఖల మధ్యనే నెలకొని ఉంది దాన్ని కూడా వెంటనే పరిష్కరించాలని కోరారు. ఖాన్ చెరువు నిర్మాణానికి సంబంధించిన 600 మీటర్ల పొడవు కాలువ నిర్మాణం సైతం ఫారెస్ట్ క్లియరెన్స్ కోసం ఆగి ఉందని వెంటనే దానిపై దృష్టి సారించి క్లియర్ చేయించారని ఆయన కోరారు. ఆముదాల బండ తండాలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల సమస్య, పంచాయతీ రాజ్‌శాఖ రోడ్ల నిర్మాణం, రెన్యువల్ సమస్యల పరిష్కారం గురించి కోరారు. పెబ్బేరు మండల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, పెబ్బేరు సంత కు సంబంధించిన ఫైల్స్ ప్రభుత్వం వద్ద ఉన్నాయని వాటిని పరిశీలించి వెంటనే పరిష్కరించాలన్నారు. వనపర్తి పట్టణ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని పట్టణానికి 50 కోట్ల రూపాయలను మంజూరు చేయాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. గొల్లపల్లి రిజర్వాయర్ మరియు బుద్ధారం స్టేజ్2 రిజర్వాయర్ దాంతోపాటు ఖిల్లా ఘనపురంలోని గణప సముద్రం రిజర్వాయర్ ఏర్పాటులో భూములు పొల్గొని రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని ఆయన కోరారు.

## చిన్నోనిపల్లి రిజర్వాయర్ నుంచి ఆర్డీఎస్‌కు లింకు కలపాలి

### అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే విజయుడు



**అలంపూర్, డిసెంబం 29 (నిజాయితి) :**
చిన్నోనిపల్లి రిజర్వాయర్ నుంచి ఆర్డీఎస్ కు లింకు కలపడం వల్ల అలంపూర్ ప్రాంత రైతాంగానికి రెండు పంటలకు సాగునీరు అందడంతో పాటు రైతులకు ప్రయోజనం చేకూరుతుందని అలాగే జూలకల్లు, మల్లమ్మ కుంట రిజర్వాయర్లను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే విజయుడు కోరారు. హైదరాబాదులో సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే పలు సమస్యలను ప్రస్తావించారు. నియోజకవర్గంలో గ్రామీణ రోడ్లు అధ్వానంగా మారాయని దీంతో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయని రోడ్లను బాగు చేయాలని ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా నెట్టెంపాడు 99 అండర్ ప్యాకేజ్ కింద అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోరారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడంతో ఈప్రాంత ప్రజలకు ఉద్యోగస్తులకు పక్కనున్న ఏపీలో ఆరోగ్యశ్రీ సేవలు పొందేందుకు వీలు కల్పించాలని కోరారు. అలాగే గత పాత సర్పంచ్ ల పెండింగ్ బిల్లులను మొత్తం చెల్లించి అలాగే కొత్తగా ఏర్పడిన సర్పంచులకు అత్యధికంగా నిధులు కేటాయించి గ్రామాల అభివృద్ధికి తోడ్పాలని కోరారు. అల్లంపూర్ పరిధిలోని అలంపూర్, అయిజ, వడ్డేపల్లి మున్సిపాలిటీలకు ఎక్కువ నిధులు మంజూరు చేసి అభివృద్ధికి దోహద పడాలని సభాపతి ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.

## స్నేహమంటే ఇదేరా....

. మృతుని భార్య స్రవంతికి 76 వేల ఆర్థిక సహాయం
. స్నేహాన్ని చాటుకున్న 1999-2000 బ్యాచ్ విద్యార్థులు



**గోపాలపేట, డిసెంబం 29 (నిజాయితి) :**
చిన్ననాటి నుండి వారందరూ ఒకే చోటపదవ తరగతి వరకు కలసి మెలసి విద్యను అభ్యసించారు. దురదృష్టవర్షాత్తు తోటి స్నేహితుడు కోల్పోవడంతో వెలలేని ఆవేదనలు చెందిన ఆ తోటి విద్యార్థులు స్నేహమంటే ఇదేరా అన్నట్టుగా వారి స్నేహభావాన్ని చాటుకున్నారు. వనపర్తి జిల్లా గోపాలపేట మండల కేంద్రానికి చెందిన ఆ పూర్వ విద్యార్థులు ఎవరో తెలుసా.. గోపాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు తనతో పాటు చదువుకున్న తోటి స్నేహితుడు కిరణ్ కుమార్ 2025 సెప్టెంబర్ 16 న మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కిరణ్ కుమార్ తోటి స్నేహితులంతా ఎంతో బాధపడి వారంతా కలసి చేయి చేయి కలిపి తోటి స్నేహితుడు మృతి చెందాడని వారి కుటుంబాన్ని ఏదో కొంత సహాయం చేసి ఆదుకుందామంటూ మా పదవ తరగతి పూర్వ విద్యార్థులంతా సోమవారం కిరణ్ కుమార్ భార్య స్రవంతిని పాఠశాల వద్దకు రప్పించి సుమారుగా 76 వేల రూపాయలను పూర్వ విద్యార్థులు భార్య స్రవంతి తండ్రి ఆంజనేయులుకు నగదు రూపంలో అందజేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తులు ఆ పూర్వ విద్యార్థులను అభినందించారు.

## వైకల్యం అనేది శరీరానికే కానీ...లక్ష్య సాధనకు కాదు

### దివ్యాంగుడు అశ్విన్ బాలుని ప్రతిభను అభినందించిన - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి, డిసెంబర్ 29 (నిజాయితి) :**
వైకల్యం అనేది శరీరానికి మాత్రమే కానీ తాము అనుకున్న లక్ష్యాల సాధనకు కాదని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. సోమవారం వనపర్తి పట్టణంలోని దాచే లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ దివ్యాంగులకు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడమే కాకుండా క్రీడల్లో రాణించిన విజేతలకు బహుమతులను అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులకు చాలా పట్టుదల మంచి స్ఫూర్తి ఉంటుందని దానివల్లనే సకలాంగులతో సమానంగా దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలియజేశారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వాస్తవంగా డిసెంబర్ 3న నిర్వహించుకోవాల్సి ఉందని కానీ ఎన్నికల ప్రవర్తన నియమాలు దృష్ట్యా ఈరోజు వేడుకలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు.

**దివ్యాంగుడు అశ్విన్ బాలుని ప్రతిభను అభినందించిన జిల్లా కలెక్టర్**

బాలానగర్ ప్రభుత్వ పాఠశాలలో రెండవ తరగతి చదువుతూ చదువులో ప్రతిభ కనబరుస్తున్న అశ్విన్ తండ్రి పేరు యాదగిరి ప్రతిభను చూసి కలెక్టర్ ముగ్ధుడయ్యారు. కేవలం రెండవ తరగతి చదువుకుంటున్న బుడతడు రాష్ట్రం పేరు చెబితే రాజధాని పేరు, రాజధాని పేరు చెబితే రాష్ట్రం పేరు వెంటనే చెప్పేస్తున్నారు. అతని జ్ఞాపకశక్తికి కలెక్టర్ అభినందనలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, అడిషనల్ డిఆర్డీఓ సరోజ, మానసిక వైద్యులు డా. పుష్ప, తహసిల్దార్ రమేష్ రెడ్డి , సి.డి.పి. ఒ లు, సూపర్వైజర్లు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## తరగతిగదిలో జ్ఞాన ప్రసారం కాదు - జ్ఞాన నిర్మాణం జరగాలి

### - వేస్టేజ్ సామాగ్రితో సైన్స్‌పై అవగాహన - సైన్స్ ఫెయిర్‌లో ఆకట్టుకున్న ఉపాధ్యాయుడు నాగిళ్ల శ్రీశైలం.

**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 29 (నిజాయితి) :**
తరగతి గదిలో పాఠ్యాంశాల బోధన జ్ఞాన ప్రసారానికి మాత్రమే పరిమితం కాకుండా, విద్యార్థుల్లో జ్ఞాన నిర్మాణం జరిగేలా ఉండాలనే లక్ష్యంతో రూపొందించిన వినూత్న బోధనాభ్యసన సామాగ్రి జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో భాగంగా ఉపాధ్యాయుల బోధనాభ్యసన సామాగ్రి విభాగంలో, జీవశాస్త్రం, జనరల్ సైన్స్‌కు సంబంధించిన సామాగ్రిని కోడేరు మండలం రాజాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన స్కూల్ అసిస్టెంట్ నాగిళ్ల శ్రీశైలం ప్రదర్శించారు. పనికిరాని వస్తువులు వేస్టేజ్ సామాగ్రిని వినియోగిస్తూ తరగతి గదికి ఉపయోగపడే అర్థవంతమైన వనరులను రూపొందించారు.

**జీవశాస్త్ర విభాగంలో**

జీర్ణ వ్యవస్థలో జిహ్వాక పాత్ర, శ్వాస వ్యవస్థలో ఉదర విధానం పనితీరు, కణ విభజనలో సమ విభజన విధానం, మానవ కన్ను పనిచేసే విధానం, మొక్కలలో అనువర్తనాలు, వేర్ల, ఆకుల రకాలు, ఆకుల ద్వారా ప్రత్యుత్పత్తి జరిగే రణపాల, అత్తిపత్తి వంటి మొక్కలు, నాడీకణ నిర్మాణం వంటి అంశాలను ప్రత్యక్ష నమూనాలతో వివరించారు.
తరగతి గదిలో ఉపయోగించేందుకు బట్టపై జీవశాస్త్ర అంశాల బొమ్మలను చిత్రించి వినూత్నంగా ప్రదర్శించడం విశేషంగా ఆకట్టుకుంది. భౌతిక శాస్త్రంలో కాంతి పాఠానికి సంబంధించి అంతరిక్ష రహస్యం, అనంత ప్రతిబింబాలు, మ్యాజిక్ ఆఫ్ రిఫ్లెక్షన్ వంటి అంశాలను ప్రత్యక్షంగా అర్థమయ్యే విధంగా రూపొందించారు. చిత్తు కాగితాలతో తయారు చేసిన కళాత్మకమైన పప్పెట్స్ ద్వారా విద్యార్థులకు కళలతో పాటు విజ్ఞాన శాస్త్రాన్ని బోధించే విధానం ప్రశంసలు అందుకుంది వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతుల తయారీ, హోలీ పండుగ సందర్భంగా మోదుగు పూలతో సహజ రంగుల తయారీ ద్వారా పర్యావరణ హితమైన పండుగల సంస్కృతిపై విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు నాగిళ్ల శ్రీశైలం మాట్లాడుతూ, తరగతి గదిలో జ్ఞాన ప్రచారం మాత్రమే కాకుండా, విద్యార్థులు స్వయంగా ఆలోచించి తెలుసుకునేలా జ్ఞాన నిర్మాణం జరగాలనే ఆకాంక్షతో ఈ బోధనాభ్యసన సామాగ్రిని రూపొందించానుని తెలిపారు.



TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# ప్రజావాణి పిర్యాదులను వేగంగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి టౌన్, డిసెంబర్ 29 (నిజాయితి) :** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి హాజరై ప్రజల నుంచి 30 అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని రైతులందరికీ కావాల్సినంత యూరియా అందుబాటులో ఉంది



**వనపర్తి టౌన్, డిసెంబర్ 29 (నిజాయితి) :** రబీ 2025-26 సీజన్ కు సంబంధించి ప్రభుత్వం వద్ద రైతులకు కావాల్సినంత యూరియా అందుబాటులో ఉందని, ప్రతి ఒక్క రైతుకు యూరియా సరఫరా చేస్తామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. సోమవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సిఎస్ రామకృష్ణారావుతో కలిసి రబీ సీజన్‌కు సంబంధించి యూరియా సరఫరా పై అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వనపర్తి జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వద్ద యూరియాకు సంబంధించి ఎలాంటి కొరత లేదని, పంపిణీకి విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్క రైతుకు కావలసిన యూరియా నిల్వ ప్రభుత్వం వద్ద ఉందని, ప్రతి ఒక్కరికి సక్రమంగా ఉండేవిధంగా కలెక్టర్లు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. యూరియా కంపెనీలో ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. యూరియా బుకింగ్ కోసం తీసుకువచ్చిన యాప్ ఉపయోగకరంగా ఉందా అనే విషయాన్ని ఆరా తీశారు. అన్ని జిల్లాల్లో పక్కదారి పట్టకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. యూరియాను పంటలకు కాకుండా ఇతర అవసరాలకు వాడకుండా కలెక్టర్లు నిత్యం యూరియా నిల్వలపై పర్యవేక్షణ చేయాలన్నారు. రాబోయే పది రోజుల్లో యూరియా బుకింగ్ యాప్ అన్ని జిల్లాల్లో పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తుందని చెప్పారు. తప్పనిసరిగా పాస్ బుక్ ఆధారంగా యూరియా పంపిణీ చేయాలని సూచించారు. జిల్లాలోని రైతులందరికీ కావాల్సినంత యూరియా అందుబాటులో ఉంది.... కలెక్టర్ ఆదర్శ్ సురభి జిల్లాలో రైతులందరికీ కావాల్సిన అంత యూరియా అందుబాటులో ఉందని, ప్రతి ఒక్క రైతుకు యూరియా సరఫరా చేస్తామని కలెక్టర్ ఆదర్శ్ సురభి చెప్పారు. యూరియాకు సంబంధించి ఎటువంటి కొరత లేదని ఎవరైనా అసత్యాలు ప్రచారం చేస్తే రైతులు నమ్మవద్దని తెలిపారు. జిల్లాలో ఉన్న రైతులందరికీ యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. యూరియా బుకింగ్ యాప్ ద్వారా, నేరుగా కూడా యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచే యూరియా సరఫరా ప్రారంభం చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని యూరియా విక్రయ కేంద్రాల నుంచి ప్రతిరోజు ఎంత యూరియా నిల్వలు ఉన్నాయని నివేదిక సమర్పించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రైవేటుతో పాటు ప్రభుత్వ, పిఏసిఎస్, మార్క్ఫెడ్ యూరియా విక్రయ కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా సరిపడు కౌంటర్లు నిర్వహించాలని సూచించారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

- జిల్లా స్థాయి సలహా సంఘ సమావేశంలో కలెక్టర్ బాదావత్ సంతోష్.



**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 29 (నిజాయితి) :** జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని, అటువంటి అక్రమాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు సంబంధిత ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్ల అనుమతులు రద్దు చేస్తామని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హెచ్చరించారు.
సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి సలహా సంఘం సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.
జిల్లాలోని స్కానింగ్ సెంటర్ల యాజమాన్యాలు, వైద్యులు స్కానింగ్ అనంతరం పిండ లింగాన్ని వెల్లడిస్తే, సంబంధిత వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు స్కానింగ్ సెంటర్ అనుమతులు రద్దు చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం 39 స్కానింగ్ సెంటర్లకు అనుమతులు ఉన్నాయని, వాటిపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని అధికారులను ఆదేశించారు.
జిల్లాలో ఆడపిల్లల నిష్పత్తి గణనీయంగా తగ్గిపోయిందని, వెయ్యి మంది అబ్బాయిలకు కేవలం 890 మంది అమ్మాయిలు మాత్రమే ఉన్నారని కలెక్టర్ తెలిపారు. దీనికి ప్రధాన కారణంగా కొన్ని స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, ఆ తరువాత అక్రమంగా అబార్షన్లు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.
గర్భస్థ పూర్వ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం%-%1994 అమలులో ఉందని, ఈ చట్టాన్ని అతిక్రమించిన వారిని సుప్రీం కోర్టు సూచనల మేరకు కఠినంగా శిక్షిస్తామని కలెక్టర్ తెలిపారు. చట్టం అమలుకు జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు.
ఈ చట్టంపై స్కూళ్లు, కాలేజీల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, దీనికి అన్ని శాఖల సమన్వయం, ప్రజల సహకారం అవసరమని పేర్కొన్నారు. చట్టం గురించి, అతిక్రమించినట్లయితే విధించే శిక్షలు, నోటీసులు, అపరాధ రుసుములు, అనుమతుల రద్దు వంటి అంశాలను సమావేశంలో క్షుణ్ణంగా వివరించారు.
ఆధునిక ప్రపంచంలోనూ ఆడపిల్ల పుడుతుందని తెలిసిన వెంటనే అబార్షన్లు చేయించడం దురదృష్టకరమని, ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని కలెక్టర్ వ్యాఖ్యానించారు. అబార్షన్లు నిర్వహించే డాక్టర్లు, ఆసుపత్రులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటూ కేసులు నమోదు చేస్తుందని హెచ్చరించారు.
పుట్టబోయే శిశువు ఆడా%-%మగనా అని లింగ నిర్ధారణ చేయడం పూర్తిగా చట్టవిరుద్ధమని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ స్పష్టంగా అవగాహన చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.
ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం, డీఎంహెచ్ఓ డాక్టర్ రవి నాయక్, కమిటీ సభ్యులు డాక్టర్ చెన్నయ్య, జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వరి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ చైర్మన్ లక్ష్మణరావు, డాక్టర్ తారాసింగ్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 23వ వార్డులో అంగన్వాడి సెంటర్ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలి

## ఎమ్మెల్యే రాజేష్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన 23 వార్డు కాలనీవాసులు



**నాగర్‌కర్నూల్ డిసెంబర్ 29 (నిజాయితి) :** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని 23వ వార్డులో అంగన్వాడి కేంద్రం హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలని 23వ వార్డు కాలనీవాసుల ఆధ్వర్యంలో గౌరవనీయులు శాసనసభ్యులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి గారికి కాలనీవాసుల ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగిందిలి
ఈ సందర్భంగా కందికొండ గీత మాట్లాడుతూ 23వ వార్డులో అంగన్వాడి సెంటర్ లేకపోవడం వల్ల గర్భిణీ స్త్రీలకు పోషకాహారం పిల్లలకు అమృత హారం లేకపోవడం వల్ల పిల్లలకు బలహీనత ఏర్పడి ఇబ్బందులు పడుతున్నారని అందుకోసం 23వ కాలనీలో అంగన్వాడి సెంటర్ ఏర్పాటు చేయాలని ఆమె ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు విన్నవించారు. గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో పేరు నమోదు చేసుకోవాలంటే దూరంలో ఉన్న సుబ్రహ్మణ్యం స్వామి టెంపుల్ దగ్గర ఉన్న అంగన్వాడి సెంటర్ గాని మార్కెట్ యార్డ్ లో ఉన్న అంగన్వాడి సెంటర్ గాని వెళ్లి నమోదు చేసుకోవాల్సి వస్తుంది దీనివల్ల అక్కడ ఉన్న సెంటర్లలో ఈ కాలనీకి సంబంధం లేదని అక్కడ ఉన్న వారు చెప్పడం వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని కాలనీవాసులు ఎమ్మెల్యేకు విన్నవించారు. దీనివల్ల వార్డులోని కాలనీవాసులంతా ఇబ్బందులకు గురవుతున్నారు అలాగే కాలనీలో హెల్త్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ఎమర్జెన్సీ హెల్త్ కు సంబంధించిన సమస్యలు ఏవైనా రాత్రులు జరుగుతే ఆశ వర్కర్ ఈ ఏరియాకు లేకపోవటం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని కాలనీవాసులు ఎమ్మెల్యే గారిని అడగడం జరిగింది. ఎమ్మెల్యే గారు సానుకూలంగా స్పందించి తప్పకుండా ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారులి
లిఈ కార్యక్రమంలో కాలనీవాసులు గీత అంజనమ్మ మంగమ్మ స్వాతి కృష్ణవేణి భాగ్య ఉమా సల్మా బేగం రజియా బేగం పాల్గొనడం జరిగింది.

### సాంఘిక సంక్షేమ హాస్టల్ కార్మికుల వేతనాల సమస్య పరిష్కరించకపోతే

# సమ్మెను ఉధృతం చేస్తాం

## కార్మికుల వేతనాల సమస్యపై కలెక్టర్ జి.ఎస్.డి.ఓ వెంటనే స్పందించాలిలి

సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య




**నాగర్‌కర్నూల్ డిసెంబర్ 29 (నిజాయితి) :** నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ ఎస్సీ హాస్టల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల పది నెలల వేతనాల సమస్య వెంటనే పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మెకు పూనుకోవడం జరిగింది ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ ఎస్సి హాస్టల్ లో పనిచేస్తున్న దాదాపు 60 మంది కాంట్రాక్టు కార్మికులు దాదాపు పది నెలలుగా వేతనాలు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు.. దాదాపు 5 సంవత్సరాల క్రితం విధుల్లో చేరిన వీరు విధుల్లో చేరుతున్న సందర్భంగా వారికిచ్చే ఆర్డర్ కాపీలో వేతనం 21500 ఇవ్వాల్సి ఉన్న కేవలం 13450 రూపాయల వేతనమిస్తూ కార్మికుల యొక్క శ్రమను దోచుకుంటున్నారని ఆయన అన్నారు. కనీసం ఈఎస్ఐ పిఎఫ్ వంటి కనీస సౌకర్యాలకు నోచు కొకపోవడం వల్ల కార్మికులకు ఎలాంటి భద్రత లేకుండా తమ జీవితాలను కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా అధికారులు వెంట నే స్పందించి పెండింగ్లో ఉన్న పది నెలల వేతనాలు వెంటనే చెల్లించకపోతే నిరవధిక సమ్మెకు పు నుకుంటామని అయినఈ సందర్భంగా అధికారులకు విన్నవించారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మధు జిల్లా అధ్యక్షుడు యాదగిరి హరిబాబు నాగరాజు తిరుమలేష్ నవీన్ కుమార్ రామస్వామి కవిత చిన్నబాబు నాగార్జున కవిత అరుణ అంజనమ్మ ఉమ సైదమ్మ వరలక్ష్మి లక్ష్మి నిర్మల తదితరులు పాల్గొన్నారులి

# కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించండి

## జనవరి 8 నుండి 18 వరకు గ్రామాలలో క్యాంపియన్

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తీగల సాగర్




**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 29 (నిజాయితి) :** కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికుల, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తీగల సాగర్ అన్నారు సోమవారం స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య,అతిథిగా హాజరయ్యారు
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక రైతు వ్యవసాయ కార్మికుల హక్కులను హరించే విధంగా పార్లమెంటులో నిర్ణయాలు చేస్తుందని ఆయన విమర్శించారు యూపీఏ ప్రభుత్వం ఆయంలో వామపక్షాల బలంతో తీసుకువచ్చిన మాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని మార్చి వికసిత్ భారత్ జి రాంచి చట్టాన్ని తీసుకువచ్చి కేంద్రం బాధ్యతగా ఉన్న చట్టాన్ని రాష్ట్రాలపై నెట్టి నీరుగార్చి పేదల నోటికాడి కూడు గుంజుకుంటుందని ఆయన అన్నారు 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికుల హక్కుగా ఉన్న చట్టాలను తుంగలో తొక్కుతుందని ఆయన అన్నారు 1965 లో హరిత విప్లవ కాలంలో కేంద్రం విత్తన దిగుమతి చట్టం తీసుకువచ్చి నేటి పరిస్థితులు మారి నేడు భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం విత్తనాలను 20 దేశాల ఎగుమతులు చేస్తున్నది 2004 లో రైతు సంఘాల పోరాట ఫలితంగా విత్తన చట్టాన్ని పార్లమెంటులో ప్రవేశపెట్టిన కార్పొరేట్ సంస్థలు చట్టం కాకుండా ఒత్తిడి తెస్తూ రైతులకు కనీస ధర కల్పించకుండా కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు కొమ్ముకాస్తుందని ఆయన అన్నారు రాబోయే రోజులలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు గ్రామ గ్రామాన వివరిస్తూ ప్రజల చైతన్యం చేస్తూ పెద్ద ఎత్తున ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దేశ్యా నాయక్ ఆంజనేయులు బి ఆంజనేయులు నరసింహ ఏపీ మల్లయ్య ఎం శ్రీనివాసులు రామయ్య శంకర్ నాయక్ పరశురాములు బాలస్వామి శివ వర్మ నాగరాజు అశోక్ దశరథం నిర్మల మల్లేష్ మధు సైదులు తదితరులు పాల్గొన్నారు

# కేవలం ఐదు నిమిషాలే అసెంబ్లీ నుంచి వెళ్లిపోయిన కేసీఆర్


**హైదరాబాద్, డిసెంబర్ 29 (నిజాయితి) :**
మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు. సభ ప్రారంభమైన ఐదు నిమిషాల్లోనే బీఆర్ఎస్ అధినేత తిరుగుపయనమయ్యారు. సంతాప తీర్మానాలు ముగిసిన వెంటనే కేసీఆర్ అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు. కాగా.. ఈరోజు (సోమవారం) ఉదయం నందినగర్‌లోని నివాసం నుంచి అసెంబ్లీకి చేరుకున్నారు కేసీఆర్. ఈ సందర్భంగా మాజీ సీఎంకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. ఆపై కేసీఆర్‌ను ఎమ్మెల్యేలు సభలోకి తీసుకెళ్లారు. కేసీఆర్ వెళ్లిన కాసేపటికే తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. మిగతా సభ్యులు అందరికంటే ముందుగానే కేసీఆర్ వెళ్లి తన చైర్‌లో కూర్చున్నారు.సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ హాల్లోకి రాగానే కేసీఆర్ దగ్గరికి వెళ్లి కరచాలనం చేశారు. అలాగే సీఎం తర్వాత మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా కేసీఆర్ దగ్గరికి వెళ్లి కరచాలనం



చేశారు. ఆపై సభ ప్రారంభం కాగానే కొద్దిసేపు మాత్రమే సభలో ఉన్నారు కేసీఆర్. తర్వాత మాజీ మంత్రి హరీష్ రావుతో పాటు బయటికి వచ్చారు. అనంతరం అసెంబ్లీ నుంచి తిరిగి నందినగర్ నివాసానికి గులాబీ బాస్ వెళ్లిపోయారు.కేసీఆర్‌ను కలిసిన సీఎం రేవంత్ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కేసీఆర్ దగ్గరకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ దగ్గరికి వెళ్ళి బాగున్నారా అని సీఎం పలకరించగా.. తిరిగి బాగున్నాను అంటూ రేవంత్‌కు కేసీఆర్ సమాధానం ఇచ్చారు. అలాగే కేసీఆర్‌ను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్‌లు బీర్ల ఐలయ్య, ఆది శ్రీనివాస్ పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, సీపీఐ ఎమ్మెల్యే కునమనేని సాంబశివరావు కలిసి కరచాలనం చేశారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు అసెంబ్లీలో దుమారం

**హైదరాబాద్, డిసెంబర్ 29 (నిజాయితి) :**



తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అసెంబ్లీలో తీవ్ర దుమారం రేపాయి. మేడిగడ్డ ప్రాజెక్ట్ మాదిరిగానే తనుగుల చెక్ డ్యాంను బాంబులు పెట్టి పేల్చేశారంటూ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. ఈ విమర్శతో అసెంబ్లీలో అలజడి రేగింది. కౌశిక్ రెడ్డి వ్యాఖ్య లపై కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. బాంబులు పెట్టి పేల్చారని ఆరోపణలు చేయడం ఏమిటంటూ కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ సభ్యులు ఎదురుదాడికి దిగారు. రికార్డుల నుంచి ఆ పదాలు తొలగించాలంటూ స్పీకర్‌ను కాంగ్రెస్ సభ్యుడు నాగరాజు కోరారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. 2023 ఏడాది చివర్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. దీనికి కొన్ని నెలల ముందు లక్షల కోట్ల రూపాయిలు ప్రజాధనం వెచ్చించి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ రిజర్వాయర్‌లోని పలు పిల్లర్లు కుంగాయి. ఈ అంశం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. రూ.లక్షల కోట్లు వెచ్చించి నిర్మించిన ప్రాజెక్ట్ నిర్మాణంలో లోపానికి కారణం నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం మంటూ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ విమర్శలు గుప్పించింది. అంతేకాకుండా తాము అధికారంలోకి వస్తే.. దీనిపై న్యాయ విచారణ చేపడతామంటూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఓటరు పట్టం కట్టాడు. రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ ఆధ్వర్యంలో కమిషన్ ఏర్పాటు చేసింది. దాదాపు రెండేళ్ల పాటు విచారించిన ఈ కమిషన్.. తన నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. అయితే మేడిగడ్డ పిల్లర్లు కృంగడానికి బాంబుతో పేల్చడమే కారణమంటూ బీఆర్ఎస్ పార్టీ ఆరోపించింది. ఈ ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ ఖండించింది.

# చైనీస్ మాంజ వినియోగం, విక్రయంపై నిషేధం

**నల్లగొండ, డిసెంబర్ 29 (నిజాయితి) :**
నల్లగొండ జిల్లాలో చైనీస్ మాంజ (నైలాన్/ప్లాస్టిక్ పూతతో తయారు చేసిన ప్రమాదకర దారం) వినియోగం, నిల్వ, విక్రయాలపై పూర్తిస్థాయి నిషేధం అమలులో ఉందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. ఈ నిషేధాన్ని ఉల్లంఘించే వ్యాపారులపై ఎలాంటి సడలింపు లేకుండా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. చైనీస్ మాంజ కారణంగా చిన్నపిల్లలు, యువకులు, పాదచా రులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర గాయాలకు గురవుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని, ముఖ్యంగా మెడ, ముఖం, చేతులకు ప్రాణాంతక గాయాలు సంభవిస్తున్నాయని తెలిపారు. అదేవిధంగా పక్షులు, విద్యుత్ తీగలు, ప్రజా ఆస్తులకు కూడా భారీ నష్టం జరుగుతోందన్నారు.చైనీస్ మాంజ విక్రయాలు పూర్తిగా అరికట్టేందుకు జిల్లాలోని అన్ని మండలాలు, పట్టణాలు,



గ్రామాల్లో ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేసి, దుకాణాలు, గోదాములు, తాత్కాలిక స్టాళ్లు, రహస్య నిల్వలు అదేవిధంగా ఆన్‌లైన్ విక్రయాలపై జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తనిఖీల్లో చైనీస్ మాంజ విక్ర యాలు లేదా నిల్వలు బయటపడితే మాంజను వెంటనే స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, అవసరమైతే అరెస్టులు కూడా చేస్తామని హెచ్చరించారు. అలాగే నిషేధాన్ని ఉల్లంఘించిన వ్యాపారుల లైసెన్సులు రద్దు చేయించడంతో పాటు, దుకాణాలు, గోదాములను సీజ్ చేయడానికి రెవెన్యూ, మున్సిపల్ శాఖలతో సమన్వయ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.చిన్నపిల్లలకు చైనీస్ మాంజ అందించినా, బహిరంగ ప్రదేశాల్లో చట్ట విరుద్ధంగా మాంజ ఎగరేసినా లేదా ప్రమాదాలకు కారణమైనా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. చైనీస్ మాంజ విక్రయాలు జరుగుతున్నట్లు ఎక్కడైనా తెలిసిన వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ప్రజల ప్రాణ భద్రతే పోలీస్ శాఖకు ప్రధాన లక్ష్యమని, చైనీస్ మాంజ విషయంలో చట్టం అమలు ఖచ్చితమని, ఎలాంటి మినహాయింపులు ఉండవని ఎస్పీ తేల్చి చెప్పారు.

# కామారెడ్డిలో బాంబుల కలకలం ఓ శునకం స్పాట్ డెడ్




**కామారెడ్డి, డిసెంబర్ 29 (నిజాయితి) :**
కామారెడ్డిలో బాంబులు కలకలం రేపాయి గర్గుల్ గ్రామ శివారులోని మొగుళ్ల సాయగౌడ్ అనే వ్యక్తికి చెందిన పొలంలో బాంబు పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఓ కుక్క అక్కడికక్కడే మృతిచెందిందిబాంబు పేలుడు ఘటనతో భారీ శబ్దంతో పాటు ఒక్కసారిగా పొగలు అలుముకున్నాయి. దీంతో స్థానికులు, రైతులు ఉలిక్కిపడ్డారు. ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు తమ పొలాల్లో బాంబులు పెట్టి వెళ్లారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనంతరం ఈ ఘటనపై దేవునిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుచేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. దర్యాప్తు చేపట్టారు.

# అసెంబ్లీలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఫస్ట్ స్పీచ్

**హైదరాబాద్, డిసెంబర్ 29 (నిజాయితి) :**
తెలంగాణ శాసనసభ శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సమావేశాల్లో అందరి దృష్టిని ఆకర్షించిన అంశాల్లో మెదటిది ప్రతిపక్ష నేత, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సభకు హాజరు కావటం అయితే.. రెండోది జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఘనవిజయం సాధించి తొలిసారి ఎమ్మెల్యేగా సభలో అడుగుపెట్టిన నవీన్ యాదవ్ . ఎమ్మెల్యే హెూదాలో తన మొట్ట మొదటి ప్రసంగంతోనే నియోజకవర్గ సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చి నవీన్ యాదవ్ తనదైన ముద్ర వేశారు. సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. నవీన్ యాదవ్ భావోద్వేగానికి గుర య్యారు. 'నాపై నమ్మకంతో అవకాశం ఇచ్చి గెలిపించిన గౌరవ సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు. రెండేళ్ల క్రితం ముఖ్యమంత్రి గారు అసెంబ్లీలో నా పేరును ప్రస్తావించారు. ఇప్పుడు అదే సభలో ఆయనతో పాటు తోటి సభ్యుడిగా కూర్చోవడాన్ని నా అదృష్టంగా, గౌరవంగా భావిస్తున్నాను' అని వ్యాఖ్యానించారు.



సభ మర్యాదలను కాపాడుతూ.. ముఖ్యమంత్రి సూచనలతో జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ప్రతిజ్ఞ చేశారు. కేవలం రాజకీయ కృతజ్ఞతలకు పరిమితం కాకుండా.. తన నియోజకవర్గంలోని దీర్ఘకాలిక సమస్యలను నవీన్ యాదవ్ సూటిగా ప్రభుత్వం ముందుంచారు. వర్షాలు కురిసిన ప్రతిసారీ కృష్ణానగర్ ప్రాంతం జలమయమవుతోందని.. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటం వల్ల సామాన్య ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని తెలిపారు. దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. జూబ్లీహిల్స్ పరిధిలోని పలు బస్తీల్లో ఇళ్లకు అతి సమీపంలో ఉన్న హైటెన్షన్ విద్యుత్ తీగల వల్ల ఇప్పటివరకు పదుల సంఖ్యలో మరణాలు సంభవించాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ లైన్లను భూగర్భ కేబుల్స్‌గా మార్చాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో పేద విద్యార్థుల కోసం ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ కళాశాలల అవసరం ఎంతో ఉందని వెంటనే వీటిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. కొత్త ఎమ్మెల్యే అయినప్పటికీ ఎంతో అనుభవజ్ఞుడిలా సమస్యలపై నవీన్ యాదవ్ చేసిన ప్రసంగాన్ని తోటి సభ్యులు అభినందించారు. కాగా, సంతాప తీర్మానాలు, ప్రశ్నోత్తరాల సమయం అనంతరం ఉభయ సభలు వాయిదా పడ్డాయి. తిరిగి జనవరి 2న సభలు ప్రారంభం కానున్నాయి.

# దెబ్బతిన్న రోడ్లపై సీఎంకు విన్నవించినా పనుల్లో ఎలాంటి పురోగతి లేదు


**జహీరాబాద్, డిసెంబర్ 29 (నిజాయితి) :**



జహీరాబాద్ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం ప్రారంభమైన అసెంబ్లీ సమావేశంలో జీరో అవర్‌లో ఎమ్మెల్యే మాణిక్‌రావు నియోజకవర్గ సమస్యలపై ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జహీరాబాద్ నియోజకవర్గంలో భారీ వర్షాలతో రోడ్లన్నీ చెడిపోయాయని ప్రజలు, ప్రయాణికులు వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. జహీరాబాద్ పర్యటనకు వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్నవించినా నేటి వరకు పనుల్లో ఎలాంటి పురోగతి కనిపించడం లేదన్నారు.నియోజకవర్గంలోని ఝరాసంగం మండల కేంద్రంలో కేతకి సంగమేశ్వర ఆలయానికి కర్ణాటక, మహారాష్ట్రతోపాటు తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు వస్తారని మండల కేంద్రంలోని ఆరు పడుకల ఆస్పత్రి సరిపోవడంలేదని, 30 పడకల ఆసుపత్రిగా పెంచేలా చొరవ చూపాలని ప్రభుత్వాన్ని కోరారు.

# సొంత శాఖపై మంత్రిగా ఉత్తమ్‌కు ఇంకా పట్టు రానట్టుంది

**హైదరాబాద్, డిసెంబర్ 29 (నిజాయితి) :**
మంత్రి ఉత్తమ్. ఉత్త మాటలు మాట్లాడుతున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. ఉత్తమ్‌కు సీఎం రేవంత్ రెడ్డి గాలి సోకినట్టుంది. ఉత్తమ్‌కు రేవంత్ రెడ్డి సావాస దోషం పట్టుకుందన్నారు. పాలమూరు ప్రాజెక్ట్ కోసం నేల మీద పడుకుని పని చేశాను. ఆరున్నర లక్షల ఎకరాలకు నీళ్లిచ్చాం. 90 టీఎంసీలను 45 టీఎంసీలకు తగ్గించారా..? లేదా..? ఉత్తమ్ చెప్పాలన్నారు. డీపీఆర్ వాపస్ వచ్చి ఏడాది అయినా.. మౌనం ఎందుకు..? మా హయాంలో ఏడు అనుమతులు తెచ్చాం.. రెండేళ్లలో ఒక్క అనుమతి అయినా తెచ్చారా..? అని హరీష్ రావు హరీష్ రావు ప్రశ్నించారు. పాలమూరు ద్రోహులు కాంగ్రెస్ నేతలు గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టులో కేసు వేసి అడ్డుకున్న ద్రోహి ఉత్తమ్ కుమార్ రెడ్డి అని



మండిపడ్డారు. రెండు టన్నెల్స్ బీఆర్ఎస్ హాయాంలోనే పూర్తి అయ్యాయన్నారు.మిస్టర్ ఉత్తమ్ మీ చేతకాని తనాన్ని మాపై రుద్దుతున్నారు. కొడంగల్ నారాయణపేట లిఫ్ట్ కు రెండేళ్ళ క్రితం కొబ్బరికాయ కొట్టి డీపీఆర్ ఎందుకు పంపలేదని ప్రశ్నించారు. సొంత శాఖపై మంత్రిగా ఉత్తమ్‌కు ఇంకా పట్టు రానట్టుంది. ఇంకెప్పుడు జ్ఞానం పెంచుకుంటాడోనన్నారు.ఎస్ఎల్బీసీపై బీఆర్ఎస్ ప్రభుత్వం 1900కోట్లు ఖర్చు పెట్టింది. ఏడు ప్రాజెక్టులకు ఢిల్లీ నుంచి ఫైనల్ అనుమతులు తెచ్చాం. కాంగ్రెస్ హయాంలో 3 డీపీఆర్‌లు వాపస్ వచ్చాయి. రెండేళ్లలో ఉత్తమ్ ఒక్క అనుమతి కూడా తేలేదన్నారు హరీష్ రావు.సభను కనీసం 15రోజులు జరపాలి..సభను కనీసం 15రోజులు జరపాలని బీఏసీలో పట్టు పట్టాం. వారం రోజులు జరుపుతామని స్పీకర్ చెప్పారని హరీష్ రావు అన్నారు. వారం తర్వాత మళ్లీ బీఏసీని పిలుస్తామన్నారు. నదీ జలాలపై సభలో బీఆర్ఎస్ కూడా పీపీటీకి అవకాశం ఇవ్వాలని బీఏసీలో లేవనెత్తాం . కాంగ్రెస్ వచ్చాక క్వశన్ అవర్ 6 రోజులు మాత్రమే పెట్టారు. ప్రతీ రోజు క్వశ్చన్ అవర్ పెట్టాలని కోరాం. ఖాళీగా ఉన్న 16 హౌస్ కమిటీలు వేయాలని కోరాం. ఎజెండా పంపే పద్ధతి సరిగా లేదు. 24గంటల ముందే అజెండా ఇవ్వాలని కోరాం. 15 అంశాలపై సభలో చర్చించాలని పట్టు పట్టామన్నారు.

# అసెంబ్లీ వద్ద మాజీ సర్పంచ్‌లు అరెస్ట్

**హైదరాబాద్, డిసెంబర్ 29 (నిజాయితి) :**
తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు సోమవారం (డిసెంబర్ 29) నుంచి ప్రారంభం అయ్యాయి. అయితే సమావేశాలకు ముందు అసెంబ్లీ ప్రాంగణం వద్ద ఉద్రిక్తత నెలకొంది. గత ప్రభుత్వం హయాంలో ఆయా గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని.. ఆ నిధులను వెంటనే విడుదల చేయాలంటూ మాజీ సర్పంచ్‌లు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వంపై మరింత ఒత్తిడి పెంచేందుకు.. అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభం అవుతున్న సమయంలో.. అసెంబ్లీ ముట్టడికి ప్రయత్నించారు. దీంతో అసెంబ్లీ వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.మాజీ సర్పంచ్‌లు అరెస్ట్.అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండటంతో పోలీసులు.. మాజీ సర్పంచ్‌లను అడ్డుకున్నారు. పలువురిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ క్రమంలో దాదాపు రూ. 531 కోట్ల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలంటూ.. సీఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు మాజీ సర్పంచ్‌లు. పాత బిల్లులు రాక రెండేళ్ళుగా ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేకపోతున్నామంటూ వాపోయారు. ప్రభుత్వం ఇప్పటికైనా గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న నిధులను విడుదల చేయాలంటూ నినాదాలు చేశారు.అసెంబ్లీ ముట్టడికి మాజీ సర్పంచ్‌లు ముందుగానే పిలుపునివ్వడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. అసెంబ్లీ వద్ద భారీగా పోలీసు బలగాలను మోహరించారు. వందలాది మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసి.. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు



జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అసెంబ్లీ పరిసరాల్లో మూడు అంచెల భద్రతను ఏర్పాటు చేసినట్లు సమాచారం. కాగా, తొలిరోజు శాసనసభ, శాసన మండలిలో ప్రశ్నోత్తరాల కార్యక్రమాన్ని రద్దు చేశారు. ఉభయ సభల్లో దివంగత ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సంతాప తీర్మానాలు ప్రవేశపెట్టారు. శాసనసభలో దివంగత ఎమ్మెల్యేలు రామ్ రెడ్డి, దామోదర్ రెడ్డి, కొండా లక్ష్మారెడ్డిలకు సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. శాసన మండలిలో మాధవరం జగపతిరావు, అహ్మద్ పీర్ షబ్బీర్‌లకు సంతాప తీర్మానాలు ప్రవేశపెట్టారు.కేసీఆర్.. వచ్చారు, వెళ్లారు కాగా, సుదీర్ఘ విరామం తర్వాత సభకు హాజరైన తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.. అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకం చేసి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా కేసీఆర్ వద్దకు వెళ్లి సీఎం రేవంత్ రెడ్డి.. ఆయన ఆరోగ్యం గురించి వాకబు చేశారు. ఇక కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా కేసీఆర్‌కు అభివాదం చేశారు. అయితే తొలిరోజు అసెంబ్లీ సమావేశాలకు హాజరైన కేసీఆర్.. ఇకపై జరిగే సమావేశాలకు హాజరవుతారా లేదా అనే దానిపై క్లారిటీ లేదు.

# ముగిసిన ఐబొమ్మ రవి కస్టడీ విచారణ కీలక వివరాలు సేకరించిన పోలీసులు

**హైదరాబాద్, డిసెంబర్ 29 (నిజాయితి) :**




బొమ్మ నిర్వాహకుడు ఇమంది రవి కస్టడీ విచారణ పూర్తయింది. ఇమంది రవి కేసులో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కీలక వివరాలు సేకరించారు. ప్రహ్లాద్ వెల్లేల పేరిట రవి పాన్, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్నాడు. గతంలో ప్రహ్లాద్ తన రూమ్మేట్ అని రవి పోలీసులకు చెప్పాడు. దీంతో పోలీసులు బెంగళూరు నుంచి ప్రహ్లాద్‌ను పిలిపించి విచారించారు. కస్టడీలో ఉన్న ఇమంది రవి ఎదుటే ప్రహ్లాద్‌ను పోలీసులు ప్రశ్నించారు.ఇమంది రవి ఎవరో తనకు తెలీదని పోలీసులకు ప్రహ్లాద్ చెప్పాడు. తన పేరుతో రవి పాన్, లైసెన్స్ తీసుకున్నట్లు తెలిసి షాక్‌కు గురయ్యానని ప్రహ్లాద్ అన్నాడు. ప్రహ్లాద్ డాక్యుమెంట్లు ఇమంది రవి దొంగలించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఇక, గతంలో చేసిన బ్యాంక్ ట్రాన్సక్షన్లను చూపించి రవిని పోలీసులు ప్రశ్నించారు. లక్షల్లో లావాదేవీలు, డొమైన్ కొనుగోలు, ఐపీ మాస్క్ చేయడం గురించి రవిని పోలీసులు ప్రశ్నించారుసర్వర్ లోడ్ కెపాసిటీ గురించి, ఎవరెవరు ఆ సర్వర్ మైంటైన్ చేస్తున్నారు అని కూడా పోలీసులు ఆరా తీశారు . త్వరలోనే పైరసి రాకెట్‌లో మరిన్ని అరెస్టులు ఉండే అవకాశం కనబడుతోంది. కాగా, రవి 12 రోజుల కస్టడీ ఈ రోజుతో ముగిసింది. రవిని ఉస్మానియా ఆసుపత్రికి తరలించిన పోలీసులు అనంతరం నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు.

TGTEL/25/A3750 ...నిజమే...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# హంపి, అర్జున్‌లకు సీఎం చంద్రబాబు అభినందనలు



**అమరావతి, డిసెంబర్ 29:** ఎఫ్ఐడీఈ వరల్డ్ రాపిడ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన చెస్ క్రీడాకారులు కోనేరు హంపి, అర్జున్ ఎరిగైసి తమ సత్తా చాటారు. ఈ పోటీల్లో వీరు కాంస్య పతకాలను గెలుచుకున్నారు. ఈ సందర్భంగా వీరికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలియజేశారు. తన ఎక్స్ ఖాతా వేదికగా వీరిద్దరికి వేర్వేరుగా ఆయన అభినందనలు తెలిపారు. ఎఫ్ఐడీఈ వరల్డ్ రాపిడ్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం గెలుచుకున్న కోనేరు హంపికి అభినందనలు చెప్పారు.ఒక ఫలితంతో ఛాంపియన్‌లను నిర్వచించరని.. అత్యున్నత స్థాయిలో మళ్లీ మళ్లీ పోటీ పడే ధైర్యం ద్వారా నిర్వచించవచ్చునని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ వేదికపై కాంస్య పతకం సాధించడం ద్వారా నిజమైన ప్రతిభ ప్రతిబింబించిందన్నారు. స్థిరమైన మీ ప్రయాణం లక్షలాది మంది భారతీయులకు గర్వ కారణమే కాకుండా స్ఫూర్తిదాయకమని కోనేరు హంపీపై సీఎం చంద్రబాబు ప్రశంసలు కురిపించారు.ఎఫ్ఐడీఈ వరల్డ్ రాపిడ్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం గెలుచుకున్న అర్జున్ ఎరిగైసికి సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. ప్రముఖ చెస్ ఛాంపియన్ గ్రాండ్ మాస్టర్ విశ్వనాథ్ ఆనంద్ తర్వాత ఈ ఘనత సాధించిన ఏకైక భారతీయ పురుష ఆటగాడు అర్జున్ ఎరిగైసి అని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ పుత్రుడైన అర్జున్ భారతదేశ విశిష్ట చెస్ వారసత్వానికి మరో గర్వకారణమైన అధ్యాయనానికి శ్రీకారం చుట్టారంటూ అర్జున్‌ను సీఎం చంద్రబాబు ప్రశంసించారు.

# అప్సా ఎన్నికల పోలింగ్ సచివాలయంలో సందడి




**అమరావతి, డిసెంబర్ 29:** సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ అసోసియేషన్ ఎన్నికల పోలింగ్ (సోమవారం) ఉదయం ప్రారంభమైంది. ప్రత్యేక ఎన్నికల అధికారి జంపని శివయ్య పర్యవేక్షణలో పోలింగ్ జరుగుతోంది. అప్సా అధ్యక్ష పదవితో పాటు మరో ఎనిమిది కార్యవర్గ సభ్యుల పదవులకు, ఒక ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్‌కు నేడు పోలింగ్ నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. ఈ ఎన్నికల్లో ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.సాయంత్రం ఐదు గంటల నుంచి ఓట్ల లెక్కింపు, అనంతరం ఫలితాలను ప్రకటించనున్నారు. మొత్తం 1162 మంది ఓటర్లు పాల్గొననుండగా.. ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్‌కు 75 మంది ఓటర్లు ఓటు వేయనున్నారు. ఎన్నికల్లో 9 అప్సా కార్యవర్గ పదవులకు ఎన్నిక నిమిత్తం 23 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. పోలింగ్ కోసం మొత్తం ఏడు బ్యాలెట్ బాక్సులను ఏర్పాటు చేశారు. అప్సా అధ్యక్ష పదవికి జి. రామకృష్ణ, కోట్ల రాజేష్, ఎం. కాటంరాజు, వి. కోటేశ్వరరావు మధ్య పోటీ నెలకొంది. ఎన్నికల నేపథ్యంలో సచివాలయంలో సందడి వాతావరణం నెలకొంది.

# మంత్రి భావోద్వేగం రంగంలోకి సీఎం చంద్రబాబు



**అమరావతి, డిసెంబర్ 29:** సాంకేతిక అంశాలను పక్కన పెట్టి జిల్లాల పునర్విభజనను గత వైసీపీ ప్రభుత్వం చేపట్టడం వల్ల పలు సమస్యలు తలెత్తుతున్నాయి. వీటిని పరిష్కరించేందుకు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి మార్పుపై స్థానికలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రంగా రాయచోటినే ఉంచాలంటూ ఆందోళనలు, నిరసనలకు దిగారు. సోమవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి మార్పుపై మంత్రి రాం ప్రసాద్ రెడ్డి తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. దాంతో ఈ సమావేశంలో కొద్ది సేపు నిశబ్దం ఆవరించింది.జిల్లా కేంద్రం మార్చుకుంటే ఎదురయ్యే సాంకేతిక ఇబ్బందులను మంత్రి రాం ప్రసాద్‌కు సీఎం చంద్రబాబు సోదాహరణగా వివరించారు. రాయచోటి అభివృద్ధిని తాను చూసుకుంటానంటూ మంత్రి రాం ప్రసాద్ రెడ్డికి సీఎ చంద్రబాబు హామీ ఇచ్చారు. అనంతరం అన్నమయ్య జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డితోపాటు రాం ప్రసాద్ రెడ్డి కేబినెట్ నుంచి బయటకు వచ్చారు. మీడియా ప్రతినిధులతో మాట్లాడకుండానే రాం ప్రసాద్ రెడ్డి బయటకు వెళ్లిపోయారు.

# ఏపీలో మందుబాబులకు గుడ్ న్యూస్ అర్ధరాత్రి వరకు మద్యం అమ్మకాలు!

**అమరావతి, డిసెంబరు 29 :**2026 నూతన సంవత్సర వేడుకలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. డిసెంబర్ 31 రాత్రి వేడుకలు చేసుకునే వారి కోసం రాష్ట్రవ్యాప్తంగా మద్యం విక్రయాల సమయాన్ని పొడిగిస్తూ ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. పాత ఏడాదికి వీడ్కోలు చెబుతూ, కొత్త ఏడాదికి స్వాగతం పలికే క్రమంలో సామాన్యులకు, పర్యాటకులకు ఇబ్బంది కలగకుండా ఈ వెసులుబాటు కల్పించారు. గతేడాది అనుసరించిన విధానాన్నే ఈ ఏడాది కూడా కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది.నూతన నిబంధనల ప్రకారం, రాష్ట్రంలోని %ూ%4 మద్యం దుకాణాలు డిసెంబర్ 31 మరియు జనవరి 1వ తేదీ రాత్రుల్లో అర్ధరాత్రి 12 గంటల వరకు తెరిచి ఉంచవచ్చు. అలాగే, బార్లు, ఇన్-హౌస్ లైసెన్సులు కలిగిన హోటళ్లు, ఏపీ టూరిజం హోటళ్లు మరియు ఈవెంట్ పర్మిట్లు ఉన్న చోట రాత్రి 1 గంట వరకు మద్యం విక్రయాలకు మరియు సర్వీసులకు అనుమతి ఇచ్చారు. వేడుకల జోష్‌లో ఉన్న వారికి ఇది నిజంగానే ఊరటనిచ్చే అంశం.అయితే, సమయం పెంచడమే కాకుండా నిబంధనల విషయంలోనూ ప్రభుత్వం కఠినంగా వ్యవహరించనుంది. ఈ వేడుకల సాకుతో అక్రమ మద్యం లేదా పన్ను చెల్లించని మద్యం అమ్మకాలు జరిగితే సహించేది లేదని ఎక్సైజ్ శాఖ హెచ్చరించింది. సరిహద్దుల నుండి అక్రమ మద్యం రాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. వేడుకలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు నిరంతరం నిఘా ఉంచాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# 2025 వార్షిక నేర నివేదిక విడుదల ఏపీ క్రైం రేట్‌పై డీజీపీ మాటల్లో

**అమరావతి, డిసెంబర్ 29:** గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఏపీలో క్రైం రేటు బాగా తగ్గిందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. 2025 సంవత్సరానికి గాను వార్షిక నేర నివేదికను (సోమవారం) ఏపీ డీజీపీ విడుదల చేశారు. ఈ సందర్భ ంగా మీడియాతో మాట్లాడుతూ.. మహిళలకు రక్షణ, మత్తు పదార్థాల రవాణా, సెల్‌ఫోన్ల రికవరీ వంటి అనేక వాటిలో మంచి పురోగతి సాధించామని చెప్పుకొచ్చారు. నిరంతరం సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఈ నేరాలను మరింత తగ్గించేలా నూతన ఏడాదిలో పోలీసులు పని చేస్తారన్నారు. వచ్చే పదేళ్లల్లో పోలీసింగ్ ఎలా ఉంటుందనే దానిపై వర్క్‌షాపు నిర్వహిస్తున్నామని అన్నారు. పోలీసు విధుల్లో వచ్చిన మార్పులు, సాంకేతిక పరిజ్ఞానం, ఎలా అందిపుచ్చుకోవాలో వివరిస్తామని తెలిపారు. సంక్రాంతి పండుగ తర్వాత ఈ వర్క్‌షాపు ఉంటుందని వెల్లడించారు.చర్యలు తప్పవు.అలాగే ఇటీవల కీలక కేసులను కూడా ప్రస్తావిస్తూ.. ఎలా ఛేధించారో వివరిస్తామని తెలిపారు. సరికొత్త పోలీసింగ్ కనిపించేలా ఈ వర్క్‌షాపు ద్వారా అందరికీ తెలియచేస్తామన్నారు. అప్సా ఒక్కటే మనకు పెండింగ్‌లో ఉందని.. దానిపై త్వరలోనే ప్రకటన వస్తుందని తెలిపారు. చట్టానికి అందరూ సమానమే అని.. వ్యతిరేకంగా వెళ్లేవారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇందులో విజయం,




అపజయం ఉండదని.. చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న వారిపై చర్యలు తీసుకోవమే తమ విధి అని స్పష్టం చేశారు. సేఫ్ ఏరియా అనుకుని కొంతమంది నక్సలైట్లు ఏపీలోకి వచ్చారని.. కానీ ఎప్పటికప్పుడు తాము నిఘా ఉంచి వారందరినీ పట్టుకున్నామన్నారు.అది వాస్తవం కాదు..సైబర్ నేరాలకు సంబంధించి చైనాలో పెద్ద గ్యాంగ్స్ ఉన్నాయని తెలిపారు. మోసం జరిగిన వెంటనే ఆ దేశానికి నగదు వెళ్లిపోతుందని చెప్పారు. అందుకే ఇటువంటి కేసులలో నగదు వాపస్ అనేది చాలా కష్టమైన పని అని తెలియజేశారు. ఇటువంటి మోసాల పట్ల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కేంద్రం ఇచ్చిన నివేదిక ప్రకారం 36వ స్థానంలో ఏపీ ఉందనే వార్తలు వాస్తవం కాదని తేల్చిచెప్పారు. అది పాత సిస్టమ్ అని.. మన డేటాకు, వారి డేటాకు మధ్య ఉన్న తేడా వల్ల అలా వచ్చిందన్నారు. అప్పుడు వారి డ్యాష్ బోర్డులో తప్పు ఉందని తాము వారికి లేఖ రాశామని అన్నారు. ఇప్పుడు చూడండి.. డ్యాష్ బోర్డులో ఏపీ ఎక్కడ ఉందో తెలుస్తుందని తెలిపారు. మహిళలకు ఎల్లప్పుడూ రక్షణగా..మహిళలకు రక్షణ , గంజాయి రవాణ, నేరాల నియంత్రకు తాము ప్రాధాన్యత ఇస్తున్నామని వెల్లడించారు. అక్కడక్కడా మహిళలపై వేధింపులు కేసులు నమో దు అవుతుంటాయని.. ఆలయాల వద్దకు లక్షల్లో వెళ్లే భక్తుల్లో ఎక్కడో వేధింపు ఘటన ఉంటుందన్నారు. అన్నీ జనరలైజ్ చేసి చూడకూడదని.. కానీ తాము ఎప్పుడూ మహిళలకు రక్షణగానే ఉంటామని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా స్పష్టం చేశారు.

# రాయచోటితో నాకు ప్రత్యేక అనుబంధం మంత్రి కీలక వ్యాఖ్యలు

**విజయవాడ, డిసెంబరు 29 :** అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన (సోమవారం) మంత్రివర్గ సమావేశం నిర్వహించారు. ప్రధానంగా జిల్లాల పునర్విభజనపై చర్చించారు. ఈ నేపథ్యంలో మంత్రులకు, అధికారులకు ముఖ్యమంత్రి కీలక సూచనలు చేశారు. కేబినెట్ భేటీలో రాయచోటి మార్పుపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ క్రమంలో రాయచోటి జిల్లా మార్పుపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఒక్కసారిగా భావోద్వేగానికి గురయ్యారు. కేబినెట్ సమావేశం అనంతరం ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో ప్రత్యేకంగా మాట్లాడారు మంత్రి మండిపల్లితనకు పార్టీ, రాయచోటి నియోజకవర్గ ప్రజలు రెండు కళ్లలాంటివని వ్యాఖ్యానించారు. రాయచోటి విషయంలో బాధ పడుతున్నట్లు సీఎం చంద్రబాబు కూడా చెప్పారని పేర్కొన్నారు. అక్కడ ఉన్న మూడు నియోజకవర్గ పరిస్థితులు వేర్వేరుగా ఉన్నాయని వివరించారు. రైల్వేకోడూరు ప్రజలు తిరుపతిని, రాజంపేట ప్రజలు కడపను కోరుకోవడంతో.. రాయచోటి ఏకాకి అయ్యిందని చెప్పుకొచ్చారు. నవంబర్ 27వ తేదీన వచ్చిన గెజిట్‌లో ఎక్కడ కూడా జిల్లా కేంద్రం మార్పు లేదని చెప్పుకొచ్చారు. తమకు స్వార్థం ఉంటే..



ఆరోజే రాయచోటి జిల్లాను మార్చే వాళ్లమని తెలిపారు. ఈ ముప్పై రోజుల్లో రాయచోటి జిల్లా మార్పు ప్రస్తావన రాలేదని తెలిపారు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.చివరి రెండు రోజుల్లో ఆ రెండు నియోజకవర్గ ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయాల మేరకు నిర్ణయం తీసుకున్నామని సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. రాయచోటికి నిజంగా అన్యాయమే జరిగిందని, అయినా.. అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. రాయచోటిపై ప్రేమ ఉంది కాబట్టే.. తనకు మంత్రి పదవి ఇచ్చానని, కొన్ని అనివార్య కారణాలతో మార్పు తప్పలేదని సీఎం చంద్రబాబు తెలిపారని అన్నారు. అయితే ఇప్పటికీ కూడా తనకు రాయచోటి జిల్లాపై ఆశ పోలేదని.. తమ ప్రజల కోరిక మేరకు రాయచోటి జిల్లాను మార్చకుండా ఉండాలనే కోరుతున్నానని తెలిపారు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.ఎన్నో దశాబ్దాలుగా తనకు, తమ కుటుంబానికి రాయచోటితో ప్రత్యేక అనుబంధం ఉందని గుర్తుచేసుకున్నారు. తనకు అండగా నిలిచిన ప్రజలు, జేఏసీ నేతలు, తెలుగుదేశం కార్యకర్తలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం రాయచోటి నియోజకవర్గ ప్రజలు భావోద్వేగంతో ఉన్నారని అన్నారు. అటువంటి పరిస్థితుల్లో కొంతమంది వారిని రెచ్చగొట్టే ధోరణితో తనపై విమర్శలు చేస్తున్నారని చెప్పుకొచ్చారు. జగన్ హయాంలో జిల్లాల పునర్విభజన సమయంలో చాలా ఇబ్బందులు వచ్చాయని గుర్తుచేశారు. తాము అప్పుడు ఎలాంటి రాజకీయం చేయలేదని.. బాధను అర్థం చేసుకున్నానని తెలిపారు. వారి లాగా తాను విమర్శలు చేయనని అన్నారు. రాయచోటి ప్రజలకు మంచి జరగాలనే తాను కోరుకుంటున్నానని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

# ఆ ప్రాంత అభివృద్ధి రాంప్రసాద్‌కూ ముఖ్యమే

**అమరావతి, డిసెంబర్ 29:** అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి మార్పుపై మంత్రి రాంప్రసాద్ రెడ్డి తీవ్ర భావోద్వేగానికి గురవడం చర్చనీయాంశంగా మారింది. వెంటనే రంగంలోకి దిగిన సీఎం చంద్రబాబు.. మంత్రితో మాట్లాడారు. అలాగే రాయచోటి నియోజకవర్గాన్ని జిల్లా స్థాయి అభివృద్ధికి కేంద్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ వ్యవహా రంపై మంత్రులు అనగాని సత్యప్రసాద్, నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడారు. రాయచోటి మార్పు వ్యహా రంపై మంత్రి రాంప్రసాద్ రెడ్డి చాలా బాధపడుతున్నారని తెలిపారు. అందుకే ముఖ్యమంత్రి స్వయంగా రంగంలోకి దిగి మంత్రి మండలి తరవాత కూడా రాంప్రసాద్ రెడ్డిని పిలిచారన్నా రు. ఆయన్ను ఓదార్చినట్లు తెలిపారు. రాయచోటిని అన్నివిధాలా అభివృద్ధి చేస్తామని సీఎం చెప్పారని అన్నారు.ఈ సమస్యను రాంప్రాసాద్ రెడ్డి అన్ని విధాలా అధిగమిస్తారని మంత్రి తెలిపారు. ఆయనకు మెడికల్ కాలేజీ కావాలా?.. ఇంకేం ఏమన్నా కావాలా అన్న విషయాన్ని ప్రభుత్వం చూస్తుందని తెలిపారు. అలాగే రాంప్రసాద్ రెడ్డి రాజీనామా లాంటి హెస్టీ డెసిషన్‌లాంటివి



తీసుకోరన్నారు. ఆయనకు కూడా తమ ప్రాంత అభివృద్ధి ముఖ్యం అని భావిస్తారని మంత్రి స్పష్టం చేశారు. అన్నమయ్య ఎక్కడ జన్మించినా శ్రీవారి సేవలో ఉన్నారని తెలిపారు. అన్నమయ్యకు ప్రాంతాలు ఉండవని... గతంలో కూడా కృష్ణా జిల్లాలో ఎన్టీఆర్ జన్మిస్తే ఎన్టీఆర్ జిల్లా ఏర్పాటు చేసి పెట్టారని మంత్రి అనగాని గుర్తుచేశారు.ఆర్థిక ఇబ్బందులున్నా అధిగమించాం: మంత్రి నాదెండ్లపరిపాలనా సౌలభ్యం కోసమే రాయచోటి నుంచి మదనపల్లికి మార్చారని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కూటమి కేంద్రం సహకారంతో ప్రభుత్వంలో చేస్తున్న అనేక కార్యక్రమాలను కేబినెట్ వివరణ సీఎం తెలిపారన్నారు. అభివృద్ధి, సంక్షమం కింద రాష్ట్ర ప్రజలకు అండగా నిలిచామని.... రూ.50 వేల కోట్లు పెన్షన్ల కింద పంపిణీ చేశామని అన్నారు. సూపర్ సిక్స్ చాలా బాగా సక్సెస్ చేయగలిగామని. ఆర్థిక ఇబ్బందులున్నా దీన్ని అధిగమించగలిగామని తెలిపారు. ప్రతి గ్రామంలో పల్లె పండుగ తెచ్చి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంచాయితీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేశారన్నారు.ప్రపంచంలోనే అతిపెద్ద పెట్టుబడి గూగుల్ విశాఖకు రావడం ఏపీకి గర్వకారణమన్నారు. గంజాయిపై తాము చేసిన యుద్ధం గురించి కూడా సీఎం కేబినెట్‌లో ప్రస్తావించారని తెలిపారు. రాయలసీమలో తిరుపతిని ఇండస్ట్రియల్ హబ్‌గా, నెల్లూరు పోర్టును ఉపయోగించుకొని 2026లో ముందుకు వెళితే స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా ముందుకు వెళాతామన్నారు. పట్టుదలతో , అంకిత భావంతో బాధ్యతగా పనిచేద్దామని ముఖ్యమంత్రి చెప్పారని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

# ఏపీ కేబినెట్‌లో 24 అంశాలపై చర్చ జిల్లాల పునర్వవస్థీకరణకు గ్రీన్ సిగ్నల్

**అమరావతి, డిసెంబరు 29 :** అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన (సోమవారం) మంత్రివర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిపాలనకు సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి అనగాని సత్యప్రసాద్ మీడియాకు వెల్లడించారు. గత 18 నెలలుగా ఏపీలో సుపరిపాలన అందిస్తున్నామని తెలిపారు.వైసీపీ హయాంలో జారీ చేసిన జీవోలు ప్రజలకు ఓపెన్ డొమైన్‌లో అందుబాటులో ఉండేవి కావని, ఇప్పుడు తమ ప్రభుత్వంలో పారదర్శక పాలన అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈరోజు నిర్వహించిన కేబినెట్ సమావేశంలో మొత్తం 24 అంశాలపై చర్చ జరిగిందని వెల్లడించారు. సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నామని, రూ.41 కోట్ల రుణాలపై వడ్డీ మాఫీకి కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పుకొచ్చారు. అలాగే స్మార్ట్ మీటర్లను ముందుగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు మంత్రి అనగాని సత్యప్రసాద్.17 జిల్లాల్లో మార్పులు.జిల్లాల పునర్వవస్థీకరణపై




ఈ సమావేశంలో కీలక చర్చ జరిగిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యాఖ్యానించారు. మొత్తం 26 జిల్లాల్లో 17 జిల్లాల్లో మార్పులు చేస్తున్నామని, మిగిలిన 9 జిల్లాల్లో ఎలాంటి మార్పులు చేయడం లేదని స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చిన స్పందన, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకునే ఈ మార్పులు చేపట్టినట్లు వివరించారు. పోలవరం జిల్లాను రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. 17 జిల్లాల్లో మొత్తం 25 మార్పులు చేసినట్లు తెలిపారు. జిల్లాల మార్పులిలా.సామర్లకోట మండలాన్ని పెద్దాపురం నియోజకవర్గానికి మార్చినట్లు తెలిపారు. అలాగే పెనుగొండ గ్రామానికి వాసవి పెనుగొండగా పేరు మార్చినట్లు వెల్లడించారు. అద్దంకి నియోజకవర్గాన్ని బాపట్ల జిల్లా నుంచి ప్రకాశం జిల్లాకు మార్చినట్లు వివరించారు. మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, ఎర్రగొండపాలెం నియోజకవర్గాలను కలిపి మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రైల్వే కోడూరును తిరుపతి జిల్లాలోకి చేర్చామని తెలిపారు. రాజంపేటను ఎప్పటి నుంచో జిల్లా కేంద్రంగా చేయాలనే డిమాండ్ ఉన్నప్పటికీ, ప్రజల అభిప్రాయం మేరకు కడప జిల్లాలోనే కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు.మదనపల్లిని జిల్లాగా చేయాలనే ప్రతిపాదన ఉన్నప్పటికీ అది సాధ్యం కాలేదని, అందువల్ల రాయచోటి నుంచి మదనపల్లికి హెడ్ క్వార్టర్ మార్చి అన్నమయ్య జిల్లాగా మార్పు చేశామని వివరించారు. సిద్దవటం, ఒంటిమిట్ట మండలాలు కడప జిల్లాలోనే ఉండేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.అలాగే ఆదోనిలో పరిపాలనా సౌలభ్యం కోసం మండలాల సంఖ్యను పెంచి ఆదోని%-%1, ఆదోని%-%2గా విభజించినట్లు ప్రకటించారు. ఈ జిల్లాల, మండలాల మార్పులన్నీ 2026 జనవరి 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు.

# సమావేశం నుంచి ఏడ్చుకుంటూ బయటకు వచ్చిన మంత్రి మండిపల్లి

**అమరావతి, డిసెంబరు 29 :**ఏపీలో కొత్తగా మరో మూడు జిల్లాలు ఏర్పాటు కానున్నాయి. రంపచోడవరం, మదనపల్లె, మార్కాపురం జిల్లాల ఏర్పాటుకు ఏపీ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సోమవారం జరిగిన ఏపీ కేబినెట్ భేటీలో జిల్లాల పునర్విభజన ప్రతిపాదనలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందులో భాగంగా ప్రస్తుతం అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఉన్న రాయచోటిని కొత్తగా ఏర్పాటు చేసే మదనపల్లె జిల్లాలో కలపనున్నారు. అలాగే రాజంపేటను.. కడప జిల్లాలో కలపనున్నారు. రైల్వే కోడూరును తిరుపతి జిల్లాలో చేర్చనున్నారు. ప్రస్తుతం తిరుపతి జిల్లాలో ఉన్న గూడూరును.. తిరిగి నెల్లూరులో చేర్చనున్నారు.మరోవైపు మంత్రివర్గ సమావేశంలో రవాణా శాఖ మంత్రి, రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కన్నీరు పెట్టుకున్నారు. అన్నమయ్య



జిల్లా కేంద్రంగా ఉన్న రాయచోటిని.. మదనపల్లె జిల్లాలో కలపాలనే ప్రతిపాదన రావటంతో ఆయన కన్నీరు పెట్టుకున్నారు. దీంతో చంద్రబాబు ఆయనను ఓదార్చారు. జిల్లా కేంద్రం మార్చడానికి గల కారణాలను వివరించారు. అలాగే రాయచోటి ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని రాంప్రసాద్ రెడ్డికి భరోసా ఇచ్చారు. అలాగే రాయచోటికి మెడికల్ కాలేజీ ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చినట్లు సమాచారం.మరోవైపు ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం పూర్తై బయటకు వచ్చే సమయంలోనూ.. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కంటతడి పెట్టుకుంటూ బయటకు వచ్చారు. మరో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డితో కలిసి బయటకు వస్తూ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. మరోవైపు 2022 ఏప్రిల్ 4న అన్నమయ్య జిల్లా ఏర్పడింది. రాయచోటి జిల్లా కేంద్రంగా అన్నమయ్య జిల్లాను ఏర్పాటు చేశారు. అయితే ఇప్పుడు రాయచోటిని మదనపల్లెలో కలపాలని నిర్ణయించటంతో ఆ ప్రాంతంలో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు ఆందోళన బాటపట్టారు. వెనుకబడిన ప్రాంతమైన రాయచోటి అభివృద్ధి చెందాలంటే.. ప్రస్తుతం ఉన్న అన్నమయ్య జిల్లాను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఉన్నావో అత్యాచార దోషి సెంగార్‌కు షాక్




**ఢిల్లీ :** ఉన్నావో అత్యాచార దోషి, బీజేపీ నేత కుల్దీప్ సింగ్ సెంగార్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయనకు ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన బెయిల్‌పై సర్వోన్నత న్యాయస్థానం డిసెంబరు 29న సోమవారం స్టే విధించింది. సెంగార్‌కు ఢిల్లీ హైకోర్టు బెయిల్ ఇవ్వడాన్ని సుప్రీంకోర్టులో సీబీఐ సవాల్ చేసింది. ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా పోక్సో చట్టంలోని అంశాలపై ధర్మాసనం ముందు వాదనలు వాడీవేడిగా సాగాయి. అనంతరం బెయిల్‌పై స్టే విధించిన ధర్మాసనం.. కుల్దీప్ సింగ్ సెంగార్‌కు నోటీసులు ఇచ్చింది. నాలుగు వారాల్లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. పిటిషన్ పెండింగ్‌లో ఉండటంతో యూపీ మాజీ ఎమ్మెల్యే కుల్దీప్ సింగ్ సెంగార్‌కు ఢిల్లీ హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఢిల్లీ హైకోర్టు నిర్ణయంపై బాధిత కుటుంబం ఆందోళనకు దిగింది. దేశ రాజధాని ఢిల్లీలో నిరసనకు ప్రయత్నించిన బాధితురాలు, ఆమె తల్లి, వారి లాయర్ పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తమైంది. దోషికి బెయిల్ రావడంతో తమకు ప్రాణహాని ఉందంటూ ఉన్నావో బాధితురాలు సుప్రీంకోర్టు సైతం లేఖ రాశారు. సెంగార్‌కు షరతులతో కూడిన బెయిల్ మంజూరై నప్పటికీ.. బాధిత మహిళ తండ్రి కస్టోడియల్ డెత్ కేసులోనూ దోషిగా తేలి శిక్ష అనుభవిస్తున్నందున జైలులోనే ఉండాల్సి వచ్చింది. కాగా, ఆ యువతి పట్ల తమకు ఉన్న బాధ్యతను న్యాయస్థానం గుర్తిస్తూ.. దర్యాప్తు, ప్రాసిక్యూషన్ నిర్వహిస్తున్న సీబీఐ.. హైకోర్టు ఉత్తర్వులను సవాలు చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌పై నోటీసులు జారీ చేసింది. అలాగే, ఈ పిటిషన్‌లో ఉన్నావో బాధితురాలిని కూడా చేర్చడానికి సుప్రీంకోర్టు అనుమతించింది. జూన్ 2017లో వెలుగుచూసి ఉన్నావో అత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. బాధితురాలికి ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి శశిసింగ్ అనే మహిళ అప్పటి ఉన్నావో ఎమ్మెల్యే, బీజేపీ నేత కుల్దీప్ సెంగర్ వద్దకు తీసుకెళ్లింది. ఎమ్మెల్యేకు స్నేహితురాలైన శశిసింగ్.. మాయమాటలు చెప్పి తీసుకొచ్చినట్టు బాధితురాలికి అర్థమైంది. మైనర్ అయిన ఆమెపై సెంగార్ అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ సమయంలో ఆ గది బయట శశిసింగ్ ఉన్నట్లు విచారణలో వెల్లడయ్యింది. అయితే, బాధితురాలిని తండ్రిపై తప్పుడు కేసు పెట్టి పోలీసులతో అరెస్ట్ చేయించగా.. ఆయన కస్టడీలోనే చనిపోవడంతో ఎమ్మెల్యే, అతడి సోదరుడిపై మరో కేసు నమోదయ్యింది. ఈ క్రమంలోనే జైల్లో ఉన్న తన బంధువును కలవడానికి వెళ్తున్న బాధిత యువతిపై మార్గమధ్యలో హత్యాయత్నం జరిగింది. ఈ ఘటనలో బాధితురాలు తప్పించుకున్నా.. ఆమె బంధువులైన ఇద్దరు మహిళలు ప్రాణాలు కోల్పోయారు. బాధితురాలు, లాయర్ తీవ్రంగా గాయపడ్డారు.

# ఆరావళి మైనింగ్‌పై సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు



**ఢిల్లీ :** ఆరావళి పర్వత శ్రేణుల్లో మైనింగ్ వివాదంపై సిజెఐ జస్టిస్ సూర్యకాంత నేతృత్వంలో సోమవారం విచారణ జరిగింది. ఇటీవల ఆరావళి కొండలకు ఆమోదించిన నిర్వచనాలకు సంబంధించిన కొన్ని వివరణలు అవసరమని సుప్రీం కోర్టు సోమవారం పేర్కొంది, అదే సమయంలో ఈ అంశంపై గత నెలలో జారీ చేసిన తీర్పుపై స్టే విధించింది. గతంలో అధికారులతో కూడిన కమిటీ చేసిన సిఫార్సుల పర్యావరణ ప్రభావాన్ని అధ్యయనం చేయడానికి నిపుణుల కమిటీ ఏర్పాటు చేస్తామని కోర్టు పేర్కొంది. ఆరావళి కొండల నిర్వచనంపై దాఖలైన సమస్యపై సుమోటోకేసులో కోర్టు సోమవారం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. 100 మీటర్లలోపు ఎత్తు ఉన్న ఆరావళి పర్వతాల వద్ద మైనింగ్‌కు గతంలో అనుమతులు ఇచ్చింది సుప్రీంకోర్టు. తాజాగా గతంలో ఇచ్చిన ఆదేశాలపై స్టే విధిస్తూ నేడు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. విచారణ సందర్భంగా తాత్కా లిక దరఖాస్తుదారుల ప్రవర్తనపై సీజెఐ తీవ్ర అసంతృప్తి చెందారు. ఆరావళి పర్యతాలపై క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని, పర్యావరణ ముప్పునకు పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని కమిటీకి సూచించింది. ఈ కేసును జనవరి 21,2026 న వివరణాత్మకంగా విచారణ చేపట్టాలని కోర్టు ఆదేశించింది. ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు.

# దిల్లీని కమ్మేసిన పొగమంచు- విమానాలు రద్దు, రైళ్లు ఆలస్యం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక



**ఢిల్లీ :** దేశ రాజధాని దిల్లీతో పాటు నేషనల్ క్యాపిటల్ రీజియన్ (ఎన్‌సీఆర్) ప్రాంతాలను సోమవారం ఉదయం పొగమంచు, తీవ్రమైన వాయు కాలుష్యం కమ్మేశాయి. తక్కువ దృశ్యమానత కారణంగా ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఐజీఐ)లో విమాన రాకపోకలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. భద్రతా కారణాల దృష్ట్యా పలు విమానాలు రద్దుకాగా, మరికొన్ని ఆలస్యంగా నడిచాయి. మరోవైపు రోడ్డు రవాణా, రైలు సేవలపైన కూడా పొగమంచు ప్రభావం తీవ్రంగా పడింది. 50 మీటర్లకే పరిమితమైన దృశ్యమానతఆదివారం రాత్రి నుంచే దిల్లీలో దట్టమైన పొగమంచు కమ్ముకుంది. అనేక ప్రాంతాల్లో దృశ్యమానత 50 మీటర్లకే పరిమితమవ్వగా, కొన్ని చోట్ల పూర్తిగా కనిపించని పరిస్థితి నెలకొంది. ఆనంద్ విహార్, ధౌలా కువాన్, అక్షర్ధామ్, ద్వారక, కర్తవ్య పథ్ వంటి ప్రాంతాల్లో పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. వాహనదారులు హెడ్‌లైట్లు, పార్కింగ్ లైట్లు ఆన్ చేసి నెమ్మదిగా ప్రయాణించారు. ఈ నేపథ్యంలో భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఉదయం వేళల్లో రెడ్ అలర్ట్ జారీ చేసింది. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దని, రోడ్లపై అత్యంత జాగ్రత్తగా ఉండాలని ప్రజలను హెచ్చరించింది. ఐజీఐ విమానాశ్రయంలో విమానాల రద్దుతీవ్రంగా తగ్గిన దృశ్యమానత వల్ల ఐజీఐ విమానాశ్రయంలో విమానాల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. దిల్లీ నుంచి హైదరాబాద్, ముంబయి, బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, అహ్మదాబాద్, గువాహటి, వారణాసి, జోధ్‌పుర్, గోరఖ్‌పుర్ వంటి ప్రధాన నగరాలకు వెళ్లే విమానాలను పలు ఎయిర్‌లైన్స్ రద్దు చేశాయి. ఎయిర్ ఇండియా నుంచి అత్యధికంగా విమానాలు రద్దుకాగా, ఇండిగో సేవలూ ప్రభావితమయ్యాయి. తక్కువ దృశ్యమానతలో టేకాఫ్, ల్యాండింగ్ చేయడం ప్రమాదకరమని ఎయిర్‌లైన్స్ అధికారులు తెలిపారు. ప్రయాణికుల భద్రత కోసమే ఈ నిర్ణయాలు తీసుకున్నామని, ముందుగానే సమాచారం ఇచ్చామని పేర్కొన్నారు. రైళ్లు గంటల కొద్దీ ఆలస్యంపొగమంచు ప్రభావం రైలు రాకపోకలపై కూడా తీవ్రంగా కనిపించింది. న్యూదిల్లీ, ఓల్డ్ దిల్లీ, ఆనంద్ విహార్, హజ్రత్ నిజాముద్దీన్ స్టేషన్లకు వచ్చే 40కిపైగా రైళ్లు గంటల కొద్దీ ఆలస్యమయ్యాయి. హౌరా న్యూదిల్లీ రాజధాని ఎక్స్‌ప్రెస్ 5.5 గంటలకు పైగా ఆలస్యమవగా, భువనేశ్వర్ తేజస్ రాజధాని 4.5 గంటలు ఆలస్యమైంది. రాంచీ- న్యూదిల్లీ రాజధాని నాలుగు గంటలకు పైగా ఆలస్యమైంది. వందే భారత్, శతాబ్ది, దురంతో వంటి ప్రీమియం రైళ్లు కూడా షెడ్యూల్ కంటే ఆలస్యంగా నడిచాయి. సిగ్నల్స్ స్పష్టంగా కనిపించకపోవడంతో లోకో పైలట్లు రైళ్లను నెమ్మదిగా నడపాల్సి వస్తోందని ఉత్తర రైల్వే అధికారులు తెలిపారు. ప్రయాణికులు ఇంటి నుంచి బయలుదేరే ముందు రైలు స్థితిని పరిశీలించాలని సూచించారు. తీవ్ర స్థాయిలో వాయు కాలుష్యంసెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (సీపీసీబీ) ప్రకారం సోమవారం ఉదయం 9 గంటలకు దిల్లీ సగటు ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ) 400కి చేరింది. ఇది సీవియర్ కేటగిరీలోకి వస్తుంది. ఆనంద్ విహార్, వివేక్ విహార్, వజీర్‌పుర్, రోహిణి, పంజాబీ బాగ్, పటపర్గంజ్ వంటి ప్రాంతాల్లో ఏక్యూఐ 430 నుంచి 455 మధ్య నమోదైంది. ఎన్‌సీఆర్‌లోని నోయిడా, గ్రేటర్ నోయిడా, గాజియాబాద్, గురుగ్రామ్‌లో కాలుష్యం తీవ్రంగానే ఉంది.

# భారతీయుల వర్క్ పర్మిట్లు రద్దు చేయాలని బంగ్లాదేశ్‌లో నిరసన



**బంగ్లాదేశ్ :** రాడికల్ నేత, ఇంకిలాబ్ మోంచా ఫౌండర్.. షరీఫ్ ఉస్మాన్ హదీ హత్య అనంతరం ఆ దేశంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ హత్యతో ఆ దేశంలో రోజు రోజుకూ హింస చెలరేగుతోంది. తమ నేత హాదీని హతమార్చిన ఇద్దరు వ్యక్తులు భారత్‌లో తలదాచుకుంటున్నారనే ఆరోపణలతో అక్కడి తాత్కాలిక ప్రభుత్వంపై ఇంకిలాబ్ మోంచా(– మండిపడుతోంది. ఈ నేపథ్యంలో భారత్‌కు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టింది. బంగ్లాదేశ్‌లో నివాసముంటున్న భారతీయుల వర్క్ పర్మిట్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ.. యూనస్ ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేసిందితమ నేత హదీ హత్యకు కారకులైన నిందితులను, సహకరించిన వారిని వెంటనే అరెస్ట్ చేసి.. హదీకి న్యాయం చేయాలని ఆందోళన చేస్తోంది ఇంకిలాబ్ మోంచా. మరోవైపు.. ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా(కు ఇండియా ఆశ్రయం ఇవ్వడాన్ని వారు జీర్ణించుకోలేకపోతున్నారు. దీంతో హసీనాను తమకు అప్పగించకపోతే.. భారత్‌పై అంతర్జాతీయ న్యాయస్థానంలో కేసు వేయాలని యూనస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది. ఈ నిరసనకు పెద్దఎత్తున తరలిరావాలని ఆందోళనకారులకు పిలుపునిచ్చింది ఇంకిలాబ్ మోంచా. భారత వ్యతిరేకి, ఇంకిలాబ్ మోంచా నేత ఉస్మాన్ హాదీ(32)పై ఈ నెల 12న ఢాకాలో కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన హాదీని చికిత్స నిమిత్తం సింగపూర్‌లోని ఓ ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ 18న మృతిచెందాడు. దీంతో ఆ దేశంలో తీవ్ర ఆందోళనలు చెలరేగాయి. అక్కడి మీడియా సంస్థలు, అవామీ లీగ్ కార్యాలయాలపై నిరసనకారులు దాడులు చేశారు.

# బీజేపీకి బిగ్ షాక్ స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఒక్కటైన పవార్ ఫ్యామిలీ



**మహారాష్ట్ర:** రాజకీయాల్లో ఊహించని మలుపు చోటుచేసుకుంది. 2023లో ఎన్సీపీ చీలిక తర్వాత ఉప్పు-నిప్పులా విడిపోయిన బాబాయ్-అబ్బాయ్ (శరద్ పవార్, అజిత్ పవార్) మళ్లీ చేతులు కలిపారు. రాబోయే పింప్రి-చించ్వాడ్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కోసం రెండు వర్గాలు కలిసి పోటీ చేస్తాయని ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ ఆదివారం అధికారికంగా ప్రకటించారు. “రాష్ట్ర అభివృద్ధి కోసం కొన్ని నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. గడియారం, ట్రంపెట్ గుర్తులు ఇప్పుడు ఏకమయ్యాయి. పవార్ కుటుంబం మళ్లీ ఒక్కటైంది” అని ఆయన పేర్కొనడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. రాజకీయ వ్యూహం.. కుటుంబ బంధం!పింప్రి-చించ్వాడ్ ప్రాంతం దశాబ్దాలుగా పవార్ కుటుంబానికి కంచుకోటగా ఉంది. 1999 నుంచి 2017 వరకు ఇక్కడ పవార్ల హవానే నడిచింది. అయితే 2017లో బీజేపీ ఈ కోటను కైవసం చేసుకుంది. అయితే ఇప్పుడు ఆ పాత వైభవాన్ని తిరిగి తెచ్చుకోవడమే లక్ష్యంగా ఇరు వర్గాలు పొత్తుకు సిద్ధం అయ్యాయి. కేవలం కుటుంబం కలవడమే కాకుండా.. ఓట్లు చీలిపోకుండా చూసి బీజేపీని దెబ్బకొట్టాలనేది వీరి మాస్టర్ ప్లాన్. సీట్ల సర్దుబాటుపై చర్చలు ఇప్పటికే ముగిశాయని.. త్వరలోనే తుది జాబితా విడుదల చేస్తామని అజిత్ పవార్ స్పష్టం చేశారు. ఇదీ చూడండి: %తీ%: మహారాష్ట్ర రాజకీయాల్లో మరో కుదుపు.. బాబాయ్‌కి అబ్బాయ్ షాక్.. ఎన్సీపీలో మరోసారి అజిత్ పవార్ చీలికఈ పొత్తుపై మహాయుతి కూటమిలోని ఇతర భాగస్వామ్య పక్షాల నుంచి మిశ్రమ స్పందన వస్తోంది. బీజేపీ నేత నవనీత్ రాణా మాట్లాడుతూ.. “అజిత్ పవార్ ఎప్పుడూ శరద్ పవార్ మాట వింటారని మాకు తెలుసు. ఇప్పుడు వారు కలవడం సంతోషకరం. త్వరలోనే శరద్ పవార్ కూడా ఎన్డీయేలో చేరుతారని ఆశిస్తున్నాను” అని వ్యాఖ్యానించారు. అయితే ఏక్‌నాథ్ షిండే శివసేన వర్గం మాత్రం దీనిని తీవ్రంగా విమర్శించింది. మహారాష్ట్ర ప్రజలు కేవలం ‘ఇంటి పేరు’ చూసి ఓట్లు వేయరని.. అభివృద్ధి చేసే వారికే పట్టం కడతారని షైనా ఎన్‌సి వంటి నేతలు ఎద్దేవా చేశారు.

# రష్యన్ ఆర్మీలో చేరిన 10 మంది భారతీయులు మృతి!




**న్యూఢిల్లీ, డిసెంబర్ 29:** రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో రష్యన్ ఆర్మీలో చేరిన భారతీయుల దుస్థితి మరోసారి వెలుగులోకి వచ్చింది. పంజాబ్‌కు చెందిన జగ్దీప్ కుమార్ అనే వ్యక్తి, తన తమ్ముడు మందీప్ కుమార్‌ను వెతుక్కుంటూ రష్యాకు వెళ్లి తిరిగివచ్చాడు. రష్యన్ ఆర్మీ జారీ చేసిన డాక్యుమెంట్ల ఆధారంగా కనీసం 10 మంది భారతీయులు యుద్ధంలో మరణించారని, మరో నలుగురు కనిపించకుండాపోయారని ఆయన ఆరోపించాడు. మృతుల్లో ముగ్గురు పంజాబ్‌కు చెందినవారు, మిగతా ఏడుగురు ఉత్తరప్రదేశ్, జమ్మూ ప్రాంతాల నుంచి ఉన్నారని ఆయన తెలిపారు. ఉద్యోగ ఆశతో ట్రావెల్ ఏజెంట్లు మోసం చేసి రష్యాకు పంపి, అక్కడ బలవంతంగా ఆర్మీలో చేర్చారని జగ్దీప్ చెప్పారు. తన తమ్ముడు మందీప్‌ను 2024 మార్చి తర్వాత సంప్రదించలేదన్నారు. ఈ విషయాన్ని ఆప్ రాజ్యసభ ఎంపీ బల్బీర్ సింగ్ సీచేవాల్‌కు తెలియజేశాడు జగ్దీప్. దీంతో ఎంపీ.. విదేశాంగ మంత్రి జయశంకర్‌ను కలిసి జోక్యం చేసుకోవాలని కోరారు. భారత ప్రభుత్వం సెప్టెంబర్‌లోనే రష్యాతో ఈ అంశం పై చర్చించి, భారతీయుల రిక్రూట్‌మెంట్ ఆపాలని, ఇప్పటికే చేరినవారిని విడుదల చేయాలని కోరింది. ఈ ఘటన భారతీయ యువతను మోసం చేసే ఏజెంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలనే డిమాండ్లను మరింత బలపరుస్తోంది. కొందరు భారతీయులు ఇప్పటికే సురక్షితంగా తిరిగి వచ్చారు, కానీ మిగతావారి కుటుంబాలు ఆందోళనలో ఉన్నాయి.

# భారత్ లోకి 30 మంది టెర్రరిస్టుల చొరబాటు



**జమ్మూ :** భారత్‌లోకి ఉగ్రవాదులు చొరబడుతున్నారన్న సమాచారం జమ్మూ ప్రాంతంలో తీవ్ర కలకలం రేపుతోంది. నిఘా వర్గాల తాజా హెచ్చరికల ప్రకారం, జమ్మూలో ప్రస్తుతం 30 మందికిపైగా పాకిస్తాన్‌కు చెందిన ఉగ్రవాదులు దాక్కుని ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం అందినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో సరిహద్దు భద్రతా బలగాలు పూర్తిస్థాయి అప్రమత్తతతో చర్యలు చేపట్టాయి. ఇంటెలిజెన్స్ నివేదికల మేరకు ఉగ్రవాదులు జమ్మూలోని కొండ ప్రాంతాలు, సాంద్ర అడవులు, మారుమూల లోయలను ఆశ్రయంగా చేసుకుని కదలికలు సాగిస్తున్నట్టు సమాచారం. దీంతో ఆర్మీ, బీఎస్ఎఫ్, సీఆర్పీఎఫ్, స్థానిక పోలీసులు సంయుక్తంగా భారీ స్థాయిలో గాలింపు చర్యలు ప్రారంభించారు. అనుమానాస్పద ప్రాంతాలన్నింటినీ క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ ఉగ్రవాదుల ఆచూకీ కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. అంతర్జాతీయ సరిహద్దు (ఐబీ)తో పాటు లైన్ ఆఫ్ కంట్రోల్ (ఎల్వోసీ) వెంట భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. రాత్రి వేళల్లో డ్రోన్ నిఘాను పెంచడంతో పాటు, కీలక రహదారులు, గ్రామాల ప్రవేశ ద్వారాల వద్ద అదనపు చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు కనిపిస్తే వెంటనే భద్రతా బలగాలకు సమాచారం అందించాలని అధికారులు సూచిస్తున్నారు. రానున్న పండుగలు, ముఖ్యమైన తేదీలను దృష్టిలో పెట్టుకుని ఉగ్రవాదులు దాడులకు కుట్ర పన్నే అవకాశముందని నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. అందుకే పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ కేంద్ర ప్రభుత్వం జమ్మూ-కాశ్మీర్‌లో భద్రతను మరింత బలోపేతం చేసింది. ఉగ్రవాదుల కదలికలను పూర్తిగా అడ్డుకోవడమే లక్ష్యంగా భద్రతా బలగాలు ఆపరేషన్లను కొనసాగిస్తున్నాయి.

# యూపీలో 2.89 కోట్ల ఓటర్ల పేర్లు తొలగింపు



**లఖ్‌నవూ, డిసెంబరు 28:** ఉత్తరప్రదేశ్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్)లో భాగంగా 2.89 కోట్ల మంది ఓటర్ల పేర్లను ఎన్నికల కమిషన్ తొలగించింది. 12.55 కోట్ల మంది పేర్లు జాబితాలో ఉండనున్నాయి. బుధవారం ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేస్తామని, గురువారం నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి రణదీప్ రిన్వా చెప్పారు. అభ్యంతరాలు తెలిపేందుకు నెల రోజుల సమయం ఉందని, పేర్లు లేని వారు ఫారం-7 ద్వారా వివరాలు తెలపాల్సి ఉంటుందని తెలిపారు. మరణాలు, ఇతర ప్రాంతాలకు వెళ్లిపోవడం వంటి కారణాలతో జాబితాల నుంచి పేర్లు తొలగించినట్టు చెప్పారు. ఓటర్లుగా నమోదుకు బూత్ లెవల్ ఆఫీసర్లు ఇచ్చిన ఫారాలను 8 లక్షల మంది తిరిగి ఇవ్వలేదని తెలిపారు. వాటిని సమర్పించాలని తాము ఒత్తిడి చేయబోమని అన్నారు.

# కోడి మెడ'ను ‘ఏనుగు మెడ'గా మార్చాల్సిన సమయం వచ్చేసింది!




**ఢిల్లీ :** భారతదేశ భౌగోళిక చిత్రపటాన్ని ఒక్కసారి గమనిస్తే, ఈశాన్య రాష్ట్రాలను దేశ ప్రధాన భూభాగంతో కలిపే ఒక ఇరుకైన భూభాగం కనిపిస్తుంది. పశ్చిమ బెంగాల్‌లోని ఈ ప్రాంతాన్నే వ్యూహాత్మకంగా ‘సిలిగురి కారిడార్’ లేదా ప్రాచుర్యంలో ‘చికెన్స్ నెక్’ (కోడి మెడ) అని పిలుస్తారు. కేవలం 22 కిలోమీటర్ల వెడల్పు ఉన్న ఈ సున్నితమైన ప్రాంతంపై ఇటీవల బంగ్లాదేశ్ మధ్యంతర నాయకత్వం నుంచి వస్తున్న రెచ్చగొట్టే వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా కలకలం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రముఖ ఆధ్యాత్మిక గురువు సద్గురు చేసిన విశ్లేషణ ఇప్పుడు రక్షణ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ముహమ్మద్ యూనస్ వ్యాఖ్యల వెనుక దాగి ఉన్న కుట్ర? బంగ్లాదేశ్ నేత ముహమ్మద్ యూనస్ గతంలో చైనా పర్యటనలో చేసిన వ్యాఖ్యలను సద్గురు ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈశాన్య రాష్ట్రాలకు సముద్ర మార్గం లేదని, బంగ్లాదేశ్ మాత్రమే ఆ ప్రాంతానికి సముద్ర ద్వారమని యూనస్ చేసిన కామెంట్స్ వెనుక లోతైన భౌగోళిక రాజకీయ వ్యూహాలు ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. శత్రు దేశాలు మన దేశ సార్వభౌమాధికారాన్ని నేరుగా సవాలు చేసే వరకు వేచి చూడటం తెలివైన పని కాదని, పొరుగు దేశాల నుంచి వస్తున్న హెచ్చరికల పట్ల భారత్ తక్షణమే అప్రమత్తం కావాలని సద్గురు హెచ్చరించారు. భారతదేశ విభజన సమయంలో జరిగిన చారిత్రక లోపాలను సద్గురు ఈ సందర్భంగా ఎత్తి చూపారు. కేవలం 22 కిలోమీటర్ల వెడల్పు ఉన్న ఒక చిన్న దారిపై ఆధారపడి ఒక దేశాన్ని నిర్మించడం సరైన విధానం కాదని ఆయన అభిప్రాయపడ్డారు.

మంగళవారం,
డిసెంబర్ 30, 2025
TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# అరుణాచల క్షేత్ర విశిష్టత తెలుసా!

అరుణాచలం భారతదేశ వ్యాప్తంగా ప్రజలకు తెలిసిన శైవ క్షేత్రం. కేవలం భారతదేశం మాత్రమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులకు, శైవ భక్తులకు అరుణాచల క్షేత్రం గురించి తెలిసే ఉంటుంది. చాలా మందికి అరుణాచలంలో శివుడు వెలసి ఉన్నాడని తెలుసు. కానీ ఆ క్షేత్ర విశిష్టత తెలిసిన వారు మాత్రం కొందరే ఉంటారు. అరుణాచల క్షేత్రంలోకి ఆ శివుడి అనుమతి లేనిదే అడుగు పెట్టలేరని, ఆ స్వామి దర్శనం జరగదని అంటుంటారు. అదే విధంగా అరుణాచల గిరి ప్రదక్షిణకు చాలా విశిష్టత ఉంది. ఇంతకీ అరుణాచల చరిత్ర ఏంటి? ఈ పుణ్యక్షేత్ర దర్శనం వల్ల జరిగేదేంటి? తెలుసుకుంటే శివుడు పంచభూతాలను ఆవరించుకుని ఉంటాడు. దీనికి తగ్గట్టే పంచభూతాలలో ఒక్కో స్వరూపానికి గుర్తుగా ఒక్కో చోట శివ లింగాలు వెలసాయి. ఇవి కూడా స్వయంభూ లింగాలే. పంచభూతాలలో అగ్ని కూడా ఒకటి. ఆ అగ్నికి ప్రతిరూపంగా అగ్నిలింగంగా శివుడు అవతరించిన పవిత్ర ప్రదేశమే అరుణాచలం. అరుణాచల గిరి ప్రదక్షిణ చేస్తే కోరిన కోర్కెలు నెరవేరతాయని పురణాలు చెబుతున్నాయి. పంచ భూత



శివలింగ క్షేత్రమైన అరుణాచలంలో అరుణ గిరినే సాక్షాత్తూ దైవస్వరూపంగా భావిస్తారు.

**అరుణగిరి ప్రదక్షిణ చేస్తే..**

అరుణాచలం దర్శించే చాలా మంది అరుణగిరి ప్రదక్షిణ చేస్తుంటారు. అరుణగిరి ప్రదక్షిణ చేస్తే సాక్షాత్తూ ఆ పరమేశ్వరుడి చుట్టూ ప్రదక్షిణం చేసినట్టు అని చెబుతారు. ఈ గిరి ప్రదక్షిణలో మరొక ప్రత్యేకత ఉంది. ఈ ప్రదక్షిణలో వేసే ప్రతి అడుగు కూడా జన్మజన్మల పాపాలను కడిగేస్తుందట. చాలామంది అరుణాచల క్షేత్రం దర్శించినప్పుడు అరుణగిరి ప్రదక్షిణ చేస్తారు. మరికొందరు మాత్రం పౌర్ణమి తిథి చూసుకుని మరీ ఈ క్షేత్రాన్ని దర్శించి గిరి ప్రదక్షిణ చేస్తారు. గిరి ప్రదక్షిణ చేసే సమయంలో చాలా శివలింగాల దర్శనం జరుగుతుంది. వీటిలో ఇంద్రలింగం, అగ్నిలింగం, యమ లింగం, నైఋతి లింగం, వరుణ లింగం, వాయు లింగం, కుబేర లింగం, ఈశాన్య లింగం అనే ఎనిమిది లింగాలతో పాటు అనేక ఇతర దేవాలయాలను, తీర్థాలను కూడా దర్శనం చేసుకోవచ్చు. చాలామందికి తెలియని విషయం ఏమిటంటే.. సిద్ధులు.. (అంటే అష్టసిద్ధులు పొందిన వారు, దైవిక శక్తులు సాధించిన వారు), యతీశ్వరులు..(అంటే ముల్లోకాలను జయించిన వారట. ముల్లోకాలు అంటే భూ లోకం, స్వర్గలోకం, భువనం. ఈ మూడు లోకాలలో ఉన్న సుఖాలను తుచ్ఛప్రాయంగా వదిలేసిన వారు, కఠిన సాధన చేసే వారు యతీశ్వరులుగా పిలవబడతారని పురాణ కథనాలు చెబుతున్నాయి.) అరుణగిరి ప్రదక్షిణకు, దర్శనానికి వస్తారని చెబుతుంటారు. అరుణాచల దర్శనం చేసుకోలేక పోతున్నామని బాధపడేవారు కేవలం అరుణాచల స్మరణంతోనే ముక్తిని పొందుతారని చెబుతుంటారు. ఆ అరుణాచల పరమేశ్వరుడిని అరుణా చల శివ, అరుణాచల శివ అని ధ్యానించి నంతనే జన్మజన్మల పాపాలు నశిస్తాయని చెబుతారు. జీవితంలో ఒక్కసారి అయినా అరుణాచల దర్శనం చేసుకోవాలని కూడా అంటారు.

# పాకిస్తాన్‌లో శక్తిపీఠం - హింగ్‌లాజ్ మాత!

గోపీచంద్ కథానాయకుడుగా వచ్చిన సాహసం సినిమా గుర్తుండే ఉంటుంది. ఇందులో హీరోయిన్ (తాప్సీ) పరమభక్తురాలు. ఎన్ని కష్టనష్టాలకు ఓర్చుకునైనా పాకిస్తాన్‌లో ఉన్న 'హింగ్‌లాజ్ మాత' శక్తిపీఠాన్ని చేరుకోవాలన్న ఆశయంతో ఉంటుంది. కథానాయకుడు మరో ఆశయంతో ఆమెకు తోడుగా బయల్దేంతాడనుకోండి. ఇంతకీ ఎవరీ హింగ్‌లాజ్ మాత. శక్తిపీఠాలలో ఆమె స్థానం ఏమిటి!

సతీదేవి శరీరభాగాలు పడిన శక్తిపీఠాలు 18 అని అందరికీ తెలిసిందే. కానీ వేర్వేరు గ్రంథాలలో ఈ సంఖ్య వేర్వేరుగా కనిపిస్తుంది. 4, 51, 55, 108... ఇలా వేర్వేరుగా ఈ శక్తిపీఠాలను పేర్కొంటారు. చాలా సందర్భాలలో వాటిలో 'హింగ్‌లాజ్‌దేవి' ని కూడా ఓ శక్తిపీఠంగా పేర్కొనడం గమనించవచ్చు. పాకిస్తాన్‌లోని కరాచీకి దాదాపు 300 కిలోమీటర్ల దూరంలో, బలూచిస్తాన్ అనే ప్రాంతంలో ఉన్నదే ఈ హింగ్‌లాజ్ దేవి ఆలయం. స్థలపురాణం ప్రకారం ఇక్కడ అమ్మవారి తలలోని కొంత భాగం పడింది. అందుకే ఇక్కడి మూర్తికి ఒక రూపు అంటూ ఉండదు. ఒక చిన్నగుహలో మట్టితో చేసిన పీఠం మీద సింధూరం పులిమిన ఒక రాయి



మాత్రమే భక్తులకు కనిపిస్తుంది. సంస్కృతంలో సింధూరాన్ని 'హింగళము' అని పిలుస్తారు. అలా ఈ దేవికి హింగ్‌లాజ్‌మాత అన్న పేరు వచ్చిందని అంటారు. మరో ఐతిహ్యం ప్రకారం ఒకప్పుడు హింగులుడనే రాక్షసుడు ప్రజలను పీడిస్తూ ఉండేవాడు. అతన్ని సంహరించేందుకు సాక్షాత్తు అమ్మవారే అవతరించారు. ఆ అమ్మ వారి నుంచి తప్పించుకుంటూ హింగులు డు ఈ గుహలోకి ప్రవేశించాడు. అతని వెనకే గుహలోకి వెళ్లిన అమ్మవారు, హింగులుడిని సంహరించారు. అలా అమ్మవారికి హింగ్‌లాజ్ దేవి అన్న పేరు స్థిరపడింది. హింగ్‌లాజ్‌దేవి ఆలయం ఇరుకైన లోయల మధ్య ఉంటుంది. ఒకప్పుడు ఈ ఆలయాన్ని చేరుకోవడానికి చాలా కష్టపడాల్సి వచ్చేది. కానీ పెరిగిన సదుపాయాల దృష్ట్యా ఇప్పుడంత కష్టపడనవసరం లేదు. దాంతో నిరంతరం ఈ ఆలయం భక్తులతో సందడిగానే ఉంటుంది. ఇక ఏప్రిల్ నెలలో నాలుగు రోజుల పాటు జరిగే ఉత్సవాల సమయం లో అయితే... భక్తుల తాకిడి ఇంకా ఎక్కువగా ఉంటుంది. ఎలాంటి అనారోగ్యం వచ్చినా, ఆపద ఏర్పడినా... హింగ్‌లాజ్ మాత ఆశీస్సులతో అవి తొలగిపోతాయని ఓ నమ్మకం. అందుకే ఎక్కడెక్కడి నుంచో భక్తులు ఇక్కడికి వస్తుంటారు. పైగా క్షత్రియులలో కొన్ని శాఖల వారికి ఈ తల్లి కులదైవం. పరశు రాముడు క్షత్రియులందరినీ హతమారుస్తున్న సమయంలో హింగ్‌లాజ్‌దేవి కొందరు క్షత్రియులను రక్షించిందట. అందుకని వారి వారసులు ఇప్పటికీ ఆ తల్లిని కొలుస్తూ ఉంటారు. హింగ్‌లాజ్‌దేవిని హిందువులు కొలవడం సరే! కానీ ముస్లింలు కూడా ఈ తల్లిని ఆరాధించడం ఓ విశేషం. వారంతా ఈ ఆలయాన్ని 'నానీ కీ మందిర్' అని పిలుస్తారు. ఈ తల్లికి కాషాయపు వస్త్రాలు, అగరొత్తులు అందిస్తారు. స్థానికులలో ఇలాంటి భక్తి ఉండబట్టే... పాకిస్తాన్‌లో ఇతర దేవాలయాలన్నీ కాలగర్భంలో కలిసిపోయినా 'హింగ్‌లాజ్ మాత' ఆలయం మాత్రం ఇంకా చెక్కు చెదరకుండానే ఉంది.

## గుడికి వెళ్లి దేవుడి దర్శనం చేసుకోకపోతే ఏం జరుగుతుందో తెలుసా!

రోజంతా ఏమి చేస్తున్నా, దైవాన్ని ఆశ్రయించి చేయాలి. అన్ని పనులూ ఆయనవే అనే భావంతో చేస్తే ఫలితం లభిస్తుంది. చేసే పనినే సేవగా పరిగణిస్తే ఆ దేవుడి అనుగ్రహానికి అనుకూలమవుతుంది.

ఇందుకు ఉదాహరణగా కింది కథ నిలుస్తుంది దక్షిణ భారతదేశంలో ఒక పంచముడు, శివుడికి డమరుకాలు తయారు చేసేవాడు. ఎంతో కాలంగా తన ఇష్టదైవమైన శివుణ్ణి స్మరిస్తూ తన పనిని తను చేసుకుంటూ ఉండేవాడు. అయినప్పటికీ అతడికి శివదర్శనం కాలేదు. అందుకు అతడు చాలా ఆవేదన చెందేవాడు. ఒకరోజు శివాలయానికి వెళ్ళాడు. అతడు పంచముడు కావడం వల్ల పూజారి ఆలయం లోనికి అనుమతించలేదు. అందువల్ల అతడు ఆలయ ప్రధాన ద్వారం వద్ద నిలబడి శివుణ్ణి ప్రార్థించాడు. అలా ద్వారం ఎదుట నిలబడవున్న పంచముణ్ణి చూసి పూజారి అతణ్ణి దుడ్డుకఱ్ఱతో కొట్టాడు. అప్పుడు అతడు స్పృహ తప్పి పడిపోయాడు. అతడు అలా స్పృహ



కోల్పోగానే దేవాలయ ప్రధాన ద్వారం మూసుకొనిపోయింది. ఎంత మంది ప్రయత్నించినా ఆ ద్వారాన్ని తెరవలేక పోయారు. అప్పుడు "మీరు నా భక్తుణ్ణి కొట్టి స్పృహ తప్పేలా చేశారు. అందుకే ద్వారం మూతబడింది. అతడిని ఇక్కడకు తీసుకొని రండి" అని శివుని గంభీర వాణి వినిపించింది. పూజారులు ఆ భక్తుణ్ణి ఆలయం దగ్గరకు తీసుకు వచ్చారు. వెంటనే ద్వారాలు వాటంతట అవే తెరుచుకున్నాయి. డమరుకాలు తయారు చేసే ఆ భక్తుడు నటరాజస్వామిని దర్శించాడు. తరువాత ప్రాణాలు విడిచి ఆయనలో ఐక్యమయ్యాడు. కాబట్టి, భగవద్దర్శనానికి కావలసింది మనది ఏ కులమో, ఏ పని చేస్తున్నామో అన్నది ముఖ్యం కాదు. ఉన్నత కులానికి చెందినవాడైనా, నిమ్నజాతికి చెందిన వాడైనా భగవంతునిపై మనస్సు లగ్నం చేసి తన కర్తవ్యాన్ని నిర్వర్తించేవాడే భగవద్దర్శనానికి అర్హుడు. మనం చేస్తున్న పని ఏ భావంతో చేస్తున్నామన్నది ముఖ్యం. పూజ కోసం పూలు తెంపుతాం, భగవంతుని కోసం దండలు కడతాం, జపం చేస్తాం. ఇవన్నీ యాంత్రికంగా చేయడం వల్ల మనకు నిజమైన ఆనందం లభించదు. భగవంతుడు కూడా మెచ్చడు. ఎవరి పనిని వారు చేస్తూ భగవంతుణ్ణి "తండ్రీ! ఎలాంటి జన్మ ప్రసాదించినా సరే, నీ పాదారవిందాల పట్ల భక్తివిశ్వాసాలు కలిగి ఉండేలా చేయి" అని నిత్యం ప్రార్థించాలి. అలా ప్రార్థన చేస్తూ మన స్వధర్మాన్ని నిర్వర్తిస్తేనే ఆ భగవంతుని అనుగ్రహం కూడా లభిస్తుంది.


# గోల్డెన్ టెంపుల్ నిజంగా స్వర్ణ దేవాలయమా!

స్వర్ణ తాపడంతో కప్పబడిన దేవాలయం అందుకే గోల్డెన్ టెంపుల్ అని దీనికి పేరు. గోల్డెన్ టెంపుల్ దేశ విదేశాల్లో ఖ్యాతి గడించిన ముఖ్యమైన దేవాలయం. ఈ స్వర్ణ దేవాలయం చరిత్ర ఏమిటి..? స్వర్ణ దేవాలయం నిజంగా స్వర్ణ దేవాలయమా? తెలుసుకుందాం.

"ఇక్ ఓంకార్ సత్నామ్" ఈ ప్రసిద్ధ సిక్కు ప్రార్థన వినగానే, ముందుగా గుర్తుకు వచ్చేది పవిత్రమైన స్వర్ణ దేవాలయం. భారతదేశంలోని పంజాబ్ నడిబొడ్డున, స్వర్ణకాంతులతో మెరిసే గోల్డెన్ టెంపుల్ అమృత్‌సర్‌లో ఉంది. గోల్డెన్ టెంపుల్, సిక్కు మత ప్రజల యొక్క మతపరమైన పవిత్ర ఆలయం. దాని అందం, ఆధ్యాత్మిక ఆకర్షణ %ొ%ప్రతి సంవత్సరం మిలియన్ల మంది పర్యాటకులను ఆకర్షిస్తుంది. గోల్డెన్ టెంపుల్ సిక్కుసమాజ విలువలు, సంస్కృతికి సంబంధించిన అంతర్దృష్టిని అందించే మనోహరమైన చరిత్ర, నిర్మాణ శైలిని కలిగి ఉంటుంది. గోల్డెన్ టెంపుల్ గురించి అనేక సిద్ధాంతాలు, కథలు ఉన్నాయి. అవి ఏంటో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

**గోల్డెన్ టెంపుల్ చరిత్ర :**

గోల్డెన్ టెంపుల్ గొప్ప చరిత్ర కలిగిన మతపరమైన ప్రదేశం. 16వ శతాబ్దంలో 1581లో గురు అర్జన్ దేవ్ గోల్డెన్ టెంపుల్ నిర్మాణాన్ని ప్రారంభించారు. అన్ని వర్గాల ప్రజలు ఈ ఆలయాన్ని సందర్శించవచ్చు. ఆలయంలోకి ప్రవేశించే ముందు అహాన్ని పక్కనపెట్టి వినయాన్ని ప్రోత్సహించడానికి



అతను నగరం కంటే తక్కువ స్థాయిలో ఉన్న ప్రాంతంలో గురుద్వారాను నిర్మించారు. ఆది గ్రంథాన్ని కూడా అక్కడే ఉంచారు. ఇది గోల్డెన్ టెంపుల్ యొక్క మొదటి వెర్షన్, ఇది మొదట్లో కేవలం ఇటుకలతో తయారు నిర్మించారు. తర్వాత మొఘల్, ఆఫ్ఘన్ ఆక్రమణలకు గురైంది. వారి పాలనలో ఈ దేవాలయం ధ్వంసం అయ్యింది. 1800 వ దశకంలో, మహారాజా రంజిత్ సింగ్ సిక్కు సామ్రాజ్యాన్ని స్థాపించాడు. గోల్డెన్ టెంపుల్‌ను పాలరాయి, రాగి రేకులతో పునర్నిర్మించాడు. అప్పట్లోనే గర్భగుడికి బంగారు పూతని ఇచ్చాడు.

**ప్రపంచంలోనే అతిపెద్ద లంగర్ సర్వీస్ :**

గోల్డెన్ టెంపుల్, లేదా హర్మిందర్ సాహిబ్ టెంపుల్, భారతదేశంలో అత్యధికంగా సందర్శించే ప్రార్థనా స్థలాలలో ఒకటి. ఇక్కడ ఆలయంలో రోజుకు 60,000 మందికి లంగర్ లేదా అని పిలిచే ఇక్కడ ఆహారాన్ని అందిస్తుంది. కొన్ని ప్రత్యేక సందర్భాలలో లక్ష మందికి పైగా సందర్శకులకు భోజనాన్ని అందిస్తుంది. ఇంకో ప్రత్యేకత ఏంటంటే ఇక్కడ కుల, మత, పేద, ధనిక తారతమ్యం లేకుండా అందరూ నేలపై కూర్చుండి భోజనం చేస్తారు.

**గోల్డెన్ టెంపుల్ అసలు బంగారు వెర్షన్ కాదు :**

మొదట్లో గోల్డెన్ టెంపుల్ ను పాలరాతితో నిర్మించారు. తర్వాతి కాలంలో బంగారంతో అలంకరించారు. అయితే, ఆలయానికి బంగారం ఒకే సమయంలో పూత పూయబడలేదు. వరుస పునర్నిర్మాణాలతో ఆలయానికి మరింత బంగారాన్ని జోడించారు.

**స్వచ్ఛమైన బంగారు గోపురం :**


గోల్డెన్ టెంపుల్ యొక్క పై భాగం లేదా గోపురం ప్రస్తుతం 750 కిలోల స్వచ్ఛమైన 24 క్యారెట్స్ బంగారంతో కప్పబడి ఉంది.

**బుద్ధునితో ఆలయానికి ఉన్న సంబంధం :**

పురాతన భారతీయ పుస్తకాలలో గోల్డెన్ టెంపుల్‌కు బుద్ధుని సందర్శన గురించి కొన్ని ఆనవాళ్లు ఉన్నాయి.

# అయోధ్య రామయ్య అక్షింతలు ఏం చేయాలి? ఏం చేస్తే ఎలాంటి ఫలితాలుంటాయంటే..!

కనివినీ ఎరుగని అద్భుత ఘట్టం రామ మందిర నిర్మాణంతో సాధ్యమైంది. త్రేతాయుగం ముగిసిన కోటి 60లక్షల ఏళ్ల తరువాత.. కలియుగం ప్రారంభమైన 6వేల ఏళ్ల తరువాత రామ మందిర నిర్మాణం సాధ్యమైంది. ప్రతిష్ట కూడా అత్యంత వైభోగంగా జరిగింది. ఈ పాటికే దేశంలో గ్రామ గ్రామానికి ఆ శ్రీరామ చంద్రుని పవిత్రమైన అక్షింతలు ఇంటింటికీ చేరుకుని ఉంటాయి. అయితే ఈ అక్షింతలు ఏమి చెయ్యాలో చాలామందికి తెలియదు. దేవుడి అక్షింతలు కాబట్టి వాటిని నెత్తిన వేసుకుని దేవుడికి దణ్ణం పెట్టుకోవడమో.. లేక దేవుడి గదిలో ఉంచడమో చేస్తుంటారు. అయితే ఈ అక్షింతలను ఉపయోగించే విధానం గురించి పండితులు వివరించారు. అయోధ్య రాముని పవిత్రమైన అక్షింతలు ప్రతి ఇంటికి



చేరుకుని ఉంటాయి. సాధారణంగా పసుపు అక్షింతలు జ్యోతిష్య శాస్త్ర ప్రకారం పసుపు అక్షింతలు శుక్రగ్రహానికి చిహ్నంగా భావిస్తారు. ఈ అక్షింతలను ఇంట్లో భద్రపరిస్తే లక్ష్మీదేవి ఆ ఇంట కొలువై ఉంటుందట. అయోధ్య రామ అక్షింతలను ఎర్రని వస్త్రంలో కట్టి దేవుడి గదిలో భద్రపరచాలి. ఇలా చేస్తే లక్ష్మీ దేవి ఇంటికి వచ్చే మార్గం తెరచుకుంటుంది. అంతే కాదు ఈ అక్షింతలు ఇంట్లో ఉన్నంత కాలం ఇంట్లో ఏ అడ్డంకులు ఉండవని చెబుతున్నారు.

**శ్రీరామ అక్షింతలు ఎప్పుడు ఎలా ఉపయోగించొచ్చంటే..** శ్రీ రామ అక్షింతలను శుభకార్యాలలో ఉపయోగించవచ్చు. ఇలా ఉపయోగిస్తే ఆ శుభకార్యం విజయవంతమవడమే కాకుండా ఇంటిల్లిపాదికీ మేలు చేస్తుంది. ఈ అక్షింతలను నైవేద్యంగా తయారుచేసి ఇంటిల్లిపాది తినవచ్చు. ఇక ఇంట్లో ఐశ్వర్యం, సంతోషం ఉండాలన్నా, ఇంట్లో ఇబ్బందులన్నీ తొలగిపోవాలన్నా ఈ అక్షింత లను ఎర్రని వస్త్రంలో భద్రపరచి ఇంట్లో జాగ్రత్తగా ఉంచాలి. ఈ అక్షింతలను పర్సుల్లో కూడా ఉంచుకోవచ్చుట. దీనివల్ల డబ్బుకు ఎలాంటి కొరత ఉండదని కొందరు చెబుతున్నారు.

# పంచరంగ క్షేత్రాల గురించి విన్నారా!

జలం ఏ పాత్రలోకి ఒంపితే, ఆ రూపాన్ని పొందుతుంది. భగవంతుడు కూడా అంతే! భక్తులు ఏ రూపంలో ఆయనను కొలుచుకోవాలనుకుంటే.... ఆ రూపంలోకి ఇమిడిపోతాడు. అలా ఆదిశేషుని మీద శయనించే విష్ణుమూర్తిని, రంగనాథస్వామిగా కొల్చుకోవడం కద్దు. దక్షిణాదిన ఈ రంగనాథ స్వామి ఆలయాలు చాలానే కనిపిస్తాయి. వాటిలో పంచరంగ క్షేత్రాల గురించి చెప్పుకోవాల్సిందే. కావేరీ తీరాన వెలసిన ఈ పంచరంగ క్షేత్రాలు తమిళ, కన్నడ ప్రజలకు చాలా ప్రత్యేకం. ఆ పంచరంగ క్షేత్రాల వివరాలు ఇవి

**శ్రీరంగపట్నం :** ఈ పేరు వినగానే మనకు టిప్పు సుల్తాన్ కథలే గుర్తుకువస్తాయి. టిప్పు రాజ్యానికి రాజధానిగా సాగిన ఈ పట్నానికి ఆ పేరే అందులోని రంగనాథుని ఆలయం మీదుగా వచ్చింది. ఇక్కడి శ్రీదేవి, భూదేవి సహిత రంగనాథుని ఆలయానికి వెయ్యేళ్లకు పైగా చరిత్ర ఉంది. పశ్చిమ గాంగేయుల కాలంలో నిర్మించిన ఈ ఆలయానికి టిప్పు సుల్తాన్ సహా కర్ణాటక ప్రాంతాన్ని ఏలిన రాజులంతా ఈ స్వామి అనుగ్రహం కోసం ప్రార్థించినవారే!

**తిరుప్పునగర్ :** తమిళనాడులోని తిరుచిరాపల్లికి సమీపంలో ఉందీ గ్రామం. ఇందులోని స్వామి పేరు 'అప్పకుడతాన్ పెరుమాళ్'. ఇక్కడ ఉభమన్యు అనే రాజుకి విష్ణుమూర్తి ఒక మునిలివాని రూపంలో దర్శనమిచ్చాడట. ఆయనకు ఎంత ఆహారాన్ని అందించినా ఆకలి తీరలేదట.



చివరికి పరాశర మహర్షి సూచనతో భక్తితో అప్పాలని అందించినప్పుడే తృప్తి లభించిందట. అప్పటి నుంచి ఈ స్వామికి అప్పకుడతాన్ స్వామి అని పేరు. పంచరంగ క్షేత్రాలలోనే కాకుండా వైష్ణవుల 108 దివ్యదేశాలలో ఒకటిగా కూడా ఈ ఆలయాన్ని ఎంచుతారు.

**కుంబకోణం :** ఒకప్పుడు హేమ రుషి అనే ఆయన సాక్షాత్తు లక్ష్మీదేవి తన కుమార్తెగా జన్మించాలని తపస్సుని ఆచరించాడట. దాంతో లక్ష్మీదేవి ఒక తటాకంలోని కలువల నుంచి ఉద్భవించింది. అలా అవతరించిన లక్ష్మీదేవిని కోమలవల్లి అన్న పేరుతో కొలుచుకున్నారు. లక్ష్మీదేవి చెంత ఆ విష్ణుమూర్తి కూడా ఉండాల్సిందే కదా! ఆయన కూడా భువికి అవతరించాడు. ఇలా అవతరించిన స్వామిని అరవముదన్ లేదా సారంగపాణి అని పిల్చుకుంటారు.

**మయిలదుతురై :** చంద్రుని తపస్సుకి మెచ్చి ఆ విష్ణుమూర్తి అవతరించిన చోటు ఇది. పరాకల్ అనే ఆళ్వారుని భక్తికి మెచ్చి స్వామివారు ఇక్కడే స్థిరపడిపోయారట. అలా చూసుకున్నా ఈ ఆలయానికి వెయ్యేళ్లకు పైగా చరిత్ర ఉన్నట్లు తోస్తుంది. ఇక్కడి స్వామి పేరు 'పరిమళ పెరుమాళ్'. వైష్ణవుల 108 దివ్యదేశాలలో ఒకటైన ఈ ఆలయానికి మరో విశిష్టత కూడా ఉంది. ఈ స్వామివారి అనుగ్రహంతోనే నాదస్వరం ఒక సంగీత వాయిద్యంగా రూపుదిద్దుకుందని చెబుతారు.

**శ్రీరంగం :** పంచరంగ క్షేత్రాలలో శ్రీరంగాన్ని ఆద్యరంగం (చివరి క్షేత్రం)గా పిలుస్తారు. కానీ అన్నింటిలోకీ ప్రముఖమైనది ఈ ఆలయమే! విష్ణుమూర్తి చేతిలో ఉన్న శంఖురూపంలా తోచే ఒక చిన్న ద్వీపం మీద ఈ ఆలయం నిర్మితమైంది. ఇక్కడి మూలవిరాట్టుని సాక్షాత్తు విభీషణుడు ప్రతిష్ఠించినట్లు చెప్పుకొంటారు. విష్ణుభక్తిలో శ్రీరంగానికి ఉన్న ప్రత్యేకత ఎంత చెప్పుకున్నా తక్కువే! గోదాదేవి విష్ణుమూర్తిని వివాహం చేసుకున్నది ఇక్కడే! ప్రస్తుతం ఉన్న ఆలయాన్ని నిర్మించడానికే 300 ఏళ్లకు పైగా సమయం పట్టిందని చెబుతారు. ప్రపంచంలోనే అతి ఎత్తైన గోపురంగా ప్రసిద్ధకెక్కిన ఈ ఆలయాన్ని దర్శించకుంటే సర్వశుభాలూ జరుగుతాయని నమ్మకం.

ఇవీ పంచరంగ క్షేత్రాల విశేషం. కొన్ని జాబితాలలో ఇందులోని కుంబకోణం బదులు వటనగరంలోని రంగనాథ పెరుమాళ్ ఆలయాన్ని పేర్కొంటూ ఉంటారు.

# షిర్డీ సాయి ఆలయంలోని ఈ ప్రత్యేకతల గురించి మీకు తెలుసా!

మహారాష్ట్రలోని షిర్డీ సాయిబాబా మందిరం అత్యంత పవిత్రమైన, అద్భుత సన్నిధి. గురువారం నాడు దేశం నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు ఇక్కడికి తరలివస్తారు. షిర్డీ సాయిబాబా మందిరం ప్రత్యేకతలు ఏంటో తెలుసా..? షిర్డీ సాయి మందిరంలో నేటికీ జరిగే అద్భుతాల గురించి తెలుసుకుందాం.

సాయిబాబా శిరిధాం ఏ గుర్తింపుపైనా ఆధారపడలేదు. బాధలు, కష్టాలతో అలసిపోయిన భక్తులు సాయిబాబా సన్నిధానాన్ని దర్శించుకోవడం ద్వారా జీవితంలో సుఖ సంతోషాలు పొందుతారు. షిర్డీలో ఉన్న సాయిబాబాను దర్శిస్తే సకల బాధలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం. అందుకే బాబా దర్శనం కోసం ప్రతిరోజూ లక్షలాది మంది భక్తులు షిర్డీ ధామ్‌కు వస్తుంటారు. సాయిబాబా తన జీవితమంతా ఫకీరుగా సామాజిక సంక్షేమం కోసం వెచ్చించారు. ఎవరైనా కష్టాల్లో ఉంటే బాబా బాధపడేవారు. ప్రస్తుత భౌతిక ప్రపంచంలో సాయిబాబా నుమనం చూడలేకపోయినా, ఆయన అద్భుతం ఇప్పటికీ షిర్డీ ధామ్‌లో ఉంది. సాయిబాబా భక్తులు ఆయనను దైవ స్వరూపంగా పూజిస్తారు. సాయిబాబాను హిందువు అని కొందరు, ముస్లిం అని కొందరు అంటారు. అన్ని మతాల వారికి సాయిబాబాపై విశ్వాసం ఉండడానికి ఇది ఒక కారణం. అతని పుట్టుక గురించి ఇప్పటివరకు మనకు ఖచ్చితమైన సమాచారం తెలియదు. కానీ అతను మహారాష్ట్రలోని షిర్డీ గ్రామంలో జన్మించాడని చెబుతారు. నేటికీ లక్షలాది మంది భక్తులు ఈ పుణ్య క్షేత్రాన్ని సందర్శిస్తారు. ఇక్కడి ప్రత్యేకత గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.

**1. షిర్డీ పవిత్ర ధూపం :**

నేటికీ షిర్డీ ధామ్‌లో సాయి బాబా ధూపం కొన సాగుతూనే ఉంది. ఒక వ్యక్తి ఏదైనా సమస్యతో బాధ పడుతున్నట్లయితే, సాయి బాబా అతనికి ఈ ధూపం యొక్క పొగను ఇచ్చి, అతను దానిని తొలగిస్తాడని నమ్ముతారు. అందుకే సాయిబాబా ధుపానిని చాలా పవిత్రంగా భావిస్తారు. 1858లో బాబా షిరిడీకి వచ్చినప్పుడు, ద్వారక మాయిలోని ఒక మసీదులో నివసించేవారు. ఆ సందర్భంగా రోజూ ధూపం వేసేవారు. అప్పటి నుంచి ఇక్కడ రోజూ ధూమసేవ జరుగుతోంది.

**2. అద్భుతమైన వేపచెట్టు :**

సాయిబాబా షిర్డీధామ్‌లో అద్భుతమైన వేపచెట్టు ఉంది. సాయిబాబా ఈ చెట్టుకింద కూర్చోనే కాలం గడిపేవారు. ఈ వేప తీపిగా ఉండడానికి బాబా అద్భుతమే కారణం. షిర్డీకి చేరుకున్న భక్తులు ఈ చెట్టు ఆకులను పొందేందుకు ఆసక్తి కనబరుస్తుంటారు. కానీ, ఇప్పుడు ఈ చెట్టుకు ఎవరూ హాని తలపెట్టకుండా రక్షణ కంచె ఏర్పాటు చేశారు.

**3. అందరికీ దేవుడు ఒక్కడే :**


సాయిబాబా షిర్డీ ధామ్ అద్భుతాలకు ప్రసిద్ధి



చెందింది, కానీ ఈ ఆలయం ప్రపంచంలోని అత్యంత ధనిక దేవాలయాలలో ఒకటి. ఆలయ ప్రధాన హాలులో సాయిబాబా సమాధిని నిర్మించారు. సాయిబాబా నిష్క్రమణ తర్వాత ఆయన పార్థివదేహాన్ని ఈ ప్రదేశంలో ఖననం చేసినట్లు చెబుతారు. బాబా సమాధిని దర్శించిన ప్రతి భక్తుడు తన జీవితంలో ఎనలేని ఆనందాన్ని పొందుతాడు. సాయిబాబా పల్లకిని గురువారం శారది నాడు బయటకు తీస్తారు. ఇందులో పాల్గొనేవారు ప్రతి పనిలో విజయం సాధిస్తారు. ఏ భక్తుడైనా తన కోరికతో సాయి బాబా ఆస్థానానికి చేరుకుంటే తప్పకుండా అతని కోరిక నెరవేరుతుందని అతని జీవితం ఆనందంతో నిండిపోతుందని నమ్ముతారు. బాబా హారతి సాయిధామ్‌లో రోజుకు 5 సార్లు నిర్వహిస్తారు, అవి భూపాలి, కాకడ, మధ్యాహ్న ఆరతి, ధూప హారతి మొదలైనవి. గురువారం సాయిబాబా దర్శనానికి ప్రాముఖ్యత ఉంది.

# శ్రీవిల్లిపుత్తూర్ ఆలయం వెనుక కథనం తెలుసా!

శ్రీవిల్లిపుత్తూర్ చాలా మందికి తెలిసిన పుణ్యక్షేత్రం. ఈ పుణ్యక్షేత్రం వెనుక చాలా ఆసక్తికరమైన కథనం ఉంది. పూర్వం మార్కండేయ మహర్షి, భృగు మహర్షి ఈ ప్రాంతంలో తపస్సు చేసుకునేవారు. వారు తపస్సు చేసుకోవడానికి సిద్ధమైన ప్రతిసారి కాలనేమి అనే రాక్షసుడు వారి తపస్సుకు భంగం కలిగిస్తుండేవాడు. దీంతో వారు శ్రీమన్నారాయణుడుని శరణు వేడారు. శ్రీమన్నారాయణుడు వారి మొర ఆలకించి కాలనేమి అనే రాక్షసుడిని అంతమొందించాడు. తదనంతరం శ్రీదేవి, భూదేవి సమేతంగా మర్రిచెట్టు వద్ద వటపత్రశాయిగా వెలశాడు. శ్రీమన్నారాయణుడు పటపత్రశాయిగా వెలసిన ఆ ప్రాంతానికి మల్లి అనే రాణి ఉండేది. ఆమెకు ఇద్దరు కుమారులు. వారి పేర్లు విల్లి, పుట్టన్. వారు అడవిలో వెళుతుండగా పులి కంట



బడతారు. పులి వారిని వెంటాడుతుండగా శ్రీమన్నారాయనుడు వారిద్దరిని పులి బారి నుండి కాపాడతాడు. ఆ తరువాత అదే ప్రాంతంలో తనకు గుడి కట్టమని విల్లి, పుట్టన్‌కు కలలో కనిపించి చెప్పాడట. దీంతో వారిద్దరూ ఆలయాన్ని నిర్మించగా.. వారిద్దరి పేరు మీదనే ఆ ప్రాంతానికి శ్రీవిల్లిపుత్తూరు అనే పేరు వచ్చినట్టు చెబుతారు. శ్రీవిల్లిపుత్తూరు ఆలయ నిర్మాణం జరిగిన కొంత కాలం తరువాత విష్ణుచిత్తుడు అనే విష్ణుభక్తుడికి తులసివనంలో ఒక పాప దొరుకుతుంది. ఆమె సాక్షాత్తూ భూదేవి స్వరూపమని తెలిస్తుంది. విష్ణుచిత్తుడు ప్రతి రోజూ తులసి మాలను శ్రీమన్నారాయణుడికి సమర్పించేవాడు. అయితే గోదాదేవి మాత్రం తులసి మాలను మొదట తను ధరించి తరువాత స్వామి వారికి అలంకరించేది. స్వామి వారి మీద తనకున్న ఎనలేని ప్రేమ, భక్తితో శ్రీ రంగ నాథుడిని చేరుకుంది. ఎన్నేళ్ళ గడిచినా సరే..

# ఇక చాలు, పోయి రంజీ జట్టుకు కోచ్‌గా పనిచేయ్



మాంటీ పనేసర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చకు దారితీశాయి. గంభీర్ అభిమానులు ఆయనకు మద్దతుగా నిలుస్తుండగా, విమర్శకులు మాత్రం పనేసర్ చెప్పింది నిజమేనని అంటున్నారు. ఏది ఏమైనా, రాబోయే టెస్ట్ సిరీస్‌లలో గంభీర్ తన వ్యూహాలతో జట్టును గెలిపించి విమర్శకుల నోళ్లు మూయించాల్సి ఉంది.ఇక చాలు, పోయి రంజీ జట్టుకు కోచ్‌గా పనిచేయ్.. గంభీర్‌పై మాజీ ప్లేయర్ షాకింగ్ కామెంట్స్.. టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పదవి చేపట్టినప్పటి నుంచి జట్టు ప్రదర్శనపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో మెరుగ్గా ఉన్నప్పటికీ, టెస్టుల్లో వరుస ఓటములు గంభీర్ కోచింగ్ సామర్థ్యంపై ప్రశ్నలు రేకెత్తిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇంగ్లాండ్ మాజీ స్పిన్నర్ మాంటీ పనేసర్ గంభీర్‌కు ఒక వింతైన సలహా ఇచ్చారు. గంభీర్ ముందుగా రంజీ జట్టుకు కోచింగ్ ఇచ్చి రెడ్-బాల్ క్రికెట్‌పై పట్టు సాధించాలని ఆయన సూచించారు.టెస్టుల్లో ఎదురుదెబ్బలు.గౌతమ్ గంభీర్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో భారత్ 0-3తో వైట్‌వాష్‌కు గురైంది. ఆ తర్వాత దక్షిణాఫ్రికా పర్యటనలో కూడా భారత్ టెస్ట్ సిరీస్‌ను కోల్పోయింది. ఈ ఓటముల నేపథ్యంలో గంభీర్ అనుసరిస్తున్న 'అగ్రెసివ్' విధానం టెస్ట్ క్రికెట్‌కు సరిపోతుందా లేదా అనే చర్చ మొదలైంది.సూర్యపై వేటు, గిల్‌కు నోఛాన్స్.. భారత టీ20 కెప్టెన్‌గా ఎవరంటే?మాంటీ పనేసర్ సలహా.ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన మాంటీ పనేసర్, గంభీర్ నేరుగా జాతీయ జట్టుకు టెస్ట్ కోచ్‌గా వ్యవహరించడంపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. "టెస్ట్ క్రికెట్ అనేది వ్యూహాలతో కూడిన ఆట. గంభీర్ టీ20లలో మంచి ఫలితాలు సాధించి ఉండవచ్చు, కానీ రెడ్-బాల్ క్రికెట్‌లో కోచింగ్ అనుభవం వేరు. అతను ఏదైనా ఒక రంజీ ట్రోఫీ జట్టుకు కోచ్‌గా వ్యవహరిస్తే, ఐదు రోజుల ఆటలో వ్యూహాలను ఎలా అమలు చేయాలో మరింత బాగా అర్థమవుతుంది" అని పనేసర్ పేర్కొన్నారు.అనుభవం లేకపోవడమే లోపమా?..గంభీర్ ఐపీఎల్‌లో మెంటార్‌గా కోల్‌కతా నైట్ రైడర్స్‌ను విజేతగా నిలిపాడు. అయితే అది కేవలం 20 ఓవర్ల ఫార్మాట్ మాత్రమే. దేశవాళీ క్రికెట్‌లో లేదా మరే ఇతర ఫార్మాట్‌లో పూర్తిస్థాయి కోచ్‌గా గంభీర్‌కు గతంలో అనుభవం లేదు. ఇదే విషయాన్ని పనేసర్ నొక్కి చెప్పాడు. టెస్ట్ క్రికెట్‌లో ఆటగాళ్ల మానసిక స్థితిని, పిచ్ పరిస్థితులను అంచనా వేయడంలో గంభీర్ ఇంకా పరిణతి సాధించాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.బీసీసీఐ నిర్ణయంపై ఉత్కంఠ..వరుస ఓటముల నేపథ్యంలో బీసీసీఐ ఇప్పటికే గంభీర్‌తో సమీక్షా సమావేశాలు నిర్వహించింది. ఒకవేళ టెస్టుల్లో ఫలితాలు ఇలాగే ఉంటే, కేవలం పరిమిత ఓవర్లకే గంభీర్‌ను పరిమితం చేసి, టెస్టులకు విడిగా వీవీఎస్ లక్ష్మణ్ వంటి అనుభవం ఉన్న ఆటగాడిని కోచ్‌గా నియమించే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది.

# వామ్మో ఇదెక్కడి బాదుడు భయ్యో



ఆస్ట్రేలియా విధ్వంసకర బ్యాటర్ గ్లెన్ మాక్స్‌వెల్ మరోసారి తన పవర్‌ను ప్రపంచానికి చాటిచెప్పాడు. బిగ్ బాష్ లీగ్ లో మెల్బోర్న్ స్టార్స్ తరపున ఆడుతూ, ఒక కళ్లు చెదిరే భారీ సిక్సర్‌తో చరిత్ర సృష్టించాడు. ఈ క్రమంలో బిగ్ బాష్ లీగ్ చరిత్రలోనే 150 సిక్సర్లు పూర్తి చేసుకున్న అరుదైన మైలురాయిని మాక్స్‌వెల్ చేరుకున్నాడు.బిగ్ బాష్‌లో మాక్స్‌వెల్ ప్రభంజనం.. టీ20 క్రికెట్ చరిత్రలో అత్యంత వినోదాత్మక బ్యాటర్లలో గ్లెన్ మాక్స్‌వెల్ ఒకరు. ఆస్ట్రేలియా దేశవాళీ టీ20 టోర్నీ అయిన బిగ్ బాష్ లీగ్‌లో మాక్స్‌వెల్ తన హవాను కొనసాగిస్తున్నాడు. మెల్బోర్న్ స్టార్స్ కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన, తాజాగా జరిగిన మ్యాచ్‌లో ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డాడు. క్రీజులోకి వచ్చినప్పటి నుంచే దూకుడుగా ఆడుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు.ఈ మ్యాచ్‌లో మాక్స్‌వెల్ కొట్టిన ఒక సిక్సర్ స్టేడియంలో ఉన్న ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. బౌలర్ విసిరిన బంతిని ఏకంగా 104 మీటర్ల దూరంలో ఉన్న స్టాండ్స్‌లోకి పంపాడు. ఈ భారీ హిట్టింగ్‌తో స్టేడియం మొత్తం మార్మోగిపోయింది. ప్రస్తుతం ఈ సిక్సర్‌కు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. మాక్స్‌వెల్ తన క్లాసిక్ రివర్స్ స్వీప్‌లు, లాంగ్ హిట్‌లతో బౌలర్లను ఒత్తిడిలోకి నెట్టాడు.150 సిక్సర్ల మైలురాయి..ఈ అద్భుతమైన సిక్సర్‌తో మాక్స్‌వెల్ బిగ్ బాష్ లీగ్ చరిత్రలో 150 సిక్సర్లు పూర్తి చేసిన ఘనత సాధించాడు. బీబీఎల్ చరిత్రలో ఈ మైలురాయిని చేరుకున్న అతి కొద్దిమంది ఆటగాళ్ల జాబితాలో మాక్స్‌వెల్ చేరిపోయాడు. ఇప్పటికే వన్డేలు, అంతర్జాతీయ టీ20లలో ఎన్నో రికార్డులు తన పేరిట లిఖించుకున్న 'బిగ్ షో', ఇప్పుడు తన సొంత గడ్డపై జరుగుతున్న లీగ్‌లోనూ తిరుగులేని ఆధిపత్యం ప్రదర్శిస్తున్నాడు.మాక్స్‌వెల్ ఫామ్‌లో ఉండటం మెల్బోర్న్ స్టార్స్ జట్టుకు పెద్ద ప్లస్ పాయింట్. కేవలం బ్యాటింగ్‌లోనే కాకుండా, ఫీల్డింగ్, బౌలింగ్‌లోనూ రాణిస్తూ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. రాబోయే మ్యాచ్‌ల్లో కూడా మాక్స్‌వెల్ ఇదే తరహాలో రెచ్చిపోతే, మెల్బోర్న్ స్టార్స్ ఈసారి టైటిల్ గెలవడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు.గ్లెన్ మాక్స్‌వెల్ అంటేనే రికార్డుల వేట. 104 మీటర్ల సిక్సర్, 150 సిక్సర్ల రికార్డుతో ఆయన తన కెరీర్‌లో మరో అద్భుతమైన అధ్యాయాన్ని జోడించుకున్నాడు. ఈ విధ్వంసం ఇలాగే కొనసాగాలని ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయన అభిమానులు కోరుకుంటున్నారు.

# ఎదురులేని భారత్



తిరువనంతపురం: సొంతగడ్డపై శ్రీలంకతో జరుగుతున్న టీ20 సిరీస్‌లో భారత్ వరుసగా నాలుగో విజయం సాధించింది. ఆదివారం తిరువనంతపురం వేదికగా భారీ స్కోర్లు నమోదైన మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని టీమ్ఇండియా.. 30 రన్స్ తేడాతో గెలుపొంది సిరీస్‌లో ఆధిక్యాన్ని 4-0కు పెంచుకుంది. మ్యాచ్‌లో తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు వచ్చిన భారత్.. 20 ఓవర్లకు రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 221 రన్స్ చేసింది. ఓపెనర్లు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' స్మృతి మంధాన (48 బంతుల్లో 80, 11 ఫోర్లు, 3 సిక్సర్లు) తిరిగి ఫామ్‌లోకి రాగా షెఫాలీ వర్మ (46 బంతుల్లో 79, 12 ఫోర్లు, 1 సిక్స్) హ్యాట్రిక్ హాఫ్ సెంచరీతో కదం తొక్కింది.రిచా ఘోష్ (16 బంతుల్లో 40 నాటౌట్, 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) ధనాధన్ మెరుపులతో టీ20ల్లో భారత్.. తమ అత్యుత్తమ స్కోరును నమోదుచేసింది. ఇక ఛేదనలో లంక ధాటిగానే ఆడినా కీలక సమయాల్లో వికెట్లు కోల్పోయి ఒత్తిడికి గురైంది. ఆ జట్టు నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 191 రన్స్ చేసింది. కెప్టెన్ చమారి ఆటపట్టు (37 బంతుల్లో 52, 3 ఫోర్లు, 3 సిక్స్‌లు), హాసిని పెరీరా (33), ఇమేషా దులానీ (29) రాణించారు. భారత బౌలర్లలో వైష్ణవి శర్మ (2/24), అరుంధతి రెడ్డి (2/42)కి తలా రెండు వికెట్లు దక్కాయి. సిరీస్‌లో ఆఖరిదైన ఐదో మ్యాచ్ ఈనెల 30న ఇదే వేదికలో జరుగుతుంది.పదివేల పరుగుల క్లబ్‌లో.ఈ మ్యాచ్‌లో స్మృతి మరో అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకుంది. 27 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఆమె అంతర్జాతీయ క్రికెట్‌లో (మూడు ఫార్మాట్లలో కలిపి) పదివేల పరుగులు పూర్తిచేసిన నాలుగో క్రికెటర్‌గా (భారత్ నుంచి రెండో ప్లేయర్)గా రికార్డులకెక్కింది. మహిళా క్రికెట్‌లో ఈ ఘనతను అందుకున్నవారిలో మిథాలీ రాజ్ (314 ఇన్నింగ్స్‌ల్లో 10,868), న్యూజిలాండ్ బ్యాటర్ సుజీ బేట్స్ (343 ఇన్నింగ్స్‌ల్లో 10,652), ఇంగ్లండ్‌కు చెందిన చార్లెస్ ఎడ్వర్డ్స్ (316 ఇన్నింగ్స్‌ల్లో 10,273) మంధాన కంటే ముందున్నారు.అయితే ఈ నలుగురిలో అత్యంత వేగంగా పదివేల పరుగుల మైలురాయిని అందుకున్నది మాత్రం స్మృతి (280 ఇన్నింగ్స్‌ల్లోనే)యే కావడం విశేషం. అలాగే ఈ మ్యాచ్‌లో 3 సిక్సర్లు కొట్టిన ఆమె.. భారత్ తరపున ఈ ఫార్మాట్‌లో అత్యధిక సిక్స్ (80)లు కొట్టిన హర్మన్‌ప్రీత్ రికార్డు (78)ను అధిగమించింది.సంక్షిప్త స్కోర్లుభారత్: 20 ఓవర్లలో 221/2 (స్మృతి 80, షెఫాలీ 79, షెహానీ 1/32, మధుశాని 1/40)బీశ్రీలంక: 20 ఓవర్లలో 191/6 (ఆటపట్టు 52, హాసిని 33, వైష్ణవి 2/24, అరుంధతి 2/42)

# కేవలం రూ.91 రీఛార్జ్‌తో 28 రోజుల వ్యాలిడిటీ డేటా కాలింగ్ అన్ని బెనిఫిట్స్!



జియో పోర్ట్‌ఫోలియోలో అనేక రీఛార్జ్ ప్లాన్‌లు ఉన్నాయి. కంపెనీ చౌక, ఖరీదైన ప్లాన్‌లను అందిస్తుంది. కానీ బ్రాండ్ కొన్ని ప్రత్యేకమైన ఎంపికలను కూడా అందిస్తుంది. అలాంటి ఒక ప్లాన్ గురించి తెలుసుకుందాం. ఈ ప్లాన్ తక్కువ ధరకు దీర్ఘకాల చెల్లుబాటు వ్యవధితో వస్తుంది. ఈ జియో ప్లాన్ ధర రూ.100 కంటే తక్కువ. జియో రీఛార్జ్ ప్లాన్ల జాబితాలో రూ.91 ప్లాన్ ఉంది. ఈ ప్లాన్ 28 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఇది కాలింగ్, డేటా, వంటి ప్రయోజనాలను అందిస్తుంది.ఈ జియో ప్లాన్ 3 డేటాతో వస్తుంది. అయితే, మొత్తం చెల్లుబాటు వ్యవధిలో మీరు ఈ డేటాను ఒకేసారి పొందలేరు. బదులుగా కంపెనీ రోజుకు 100 %వీదీ% డేటాను అందిస్తోంది. అదనంగా 200 %వీదీ% డేటాను అందిస్తోంది. ఈ ప్లాన్ 28 రోజుల పాటు 2.8 డేటా, 200%వీదీ% అదనపు డేటాను అందిస్తుంది. మొత్తం చెల్లుబాటు కాలానికి కస్టమర్లకు అపరిమిత వాయిస్ కాలింగ్, 50 సందేశాలు కూడా లభిస్తాయి.శీతాకాలంలో ఈ కూరగాయను పండించండి.. తక్కువ ఖర్చుతో రెట్టింపు ఆదాయం!మీ వాష్ బేసిన్ ట్యాప్‌పై మొండి మరకలు పోవాలా? అద్భుతమైన ట్రిక్స్!డేటా పరిమితిని చేరుకున్న తర్వాత వినియోగదారులు 64 వేగంతో డేటాను పొందుతారు. ఈ జియో ప్లాన్ అందరు వినియోగదారులకు అందుబాటులో లేదని గమనించండి. కంపెనీ ఈ ప్లాన్‌ను ప్రత్యేకంగా జియోఫోన్ వినియోగదారుల కోసం ప్రారంభించింది. అందరికి అనుకుంటే పొరపాటే.మీరు జియోఫోన్ యూజర్ అయితేనే ఈ ప్లాన్ పొందవచ్చు. అయితే ఈ ప్లాన్ సాధారణ జియో యూజర్లకు అందుబాటులో లేదు. రెగ్యులర్ జియో యూజర్లు ఇతర ప్లాన్‌లను ప్రయత్నించాల్సి ఉంటుంది. జియో కొన్ని విలువైన ప్లాన్‌లను కూడా అందిస్తుంది. కంపెనీ రూ.189 ప్లాన్‌ను అందిస్తుంది. ఇది 28 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఈ ప్లాన్ 2%+దీ% డేటా, అపరిమిత కాలింగ్, రోజుకు 300 %వామీ%లను అందిస్తుంది. జియో ఫోన్ వినియోగదారులకు ఇది అత్యంత చౌకైన ఎంపిక.

# వినియోగదారులకు అలర్ట్ కొత్త ఏడాదిలో మారనున్న 10 కీలక మార్పులు!




సంవత్సరం జనవరిలో కేవలం తేదీ మార్పుకే పరిమితం కాదు. కొత్త సంవత్సరంతో బ్యాంకింగ్, జీతాలు, డిజిటల్ చెల్లింపులు, రైతులు, సాధారణ వినియోగదారులకు సంబంధించిన అనేక ముఖ్యమైన నియమాలు మారబోతున్నాయి. ఇవి మీ దైనందిన జీవితాన్ని, ఖర్చు ప్రణాళికను ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తాయి. ప్రభుత్వం, నియంత్రణ సంస్థలు ఈ మార్పులను అమలు చేయడానికి సిద్ధమవుతున్నాయి. 2026 కొత్త సంవత్సరంలో కనిపించే 10 ప్రధాన మార్పులను అర్థం చేసుకుందాం.1. రుణ ఉపశమనం, %ఖీణ% నియమాలలో మార్పులు:కొత్త సంవత్సరం ప్రారంభంతో అనేక ప్రధాన బ్యాంకులు రుణ వడ్డీ రేట్లను తగ్గించాలని సూచించాయి. దీనివల్ల గృహ, వ్యక్తిగత రుణాలు సాపేక్షంగా చౌకగా మారవచ్చు. ఇంకా స్థిర డిపాజిట్ వడ్డీ రేట్లు కూడా మారతాయి. కొన్ని బ్యాంకులు మెరుగైన రాబడిని అందించవచ్చు. మరికొన్ని స్వల్ప తగ్గింపును అందించవచ్చు.2. 8వ వేతన సంఘం: ఉద్యోగులు, పెన్షనర్లకు ఆశ:2026 ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త తెస్తుంది. 8వ వేతన సంఘం జనవరి 1, 2026 నుండి అమలు చేయబడుతుందని భావిస్తున్నారు. దీనివల్ల జీతాలు, పెన్షన్లు, అలవెన్సులలో గణనీయమైన సవరణలు రావచ్చు. 8వ వేతన సంఘం కింద జీతాల పెంపుదల కోసం అధికారిక సంఖ్య ఇంకా ఖరారు కాలేదు. అయితే ప్రాథమిక అంచనాల ప్రకారం 20%-%35% పెరుగుదల సాధ్యమే. 7వ వేతన సంఘంలో ఫిట్‌మెంట్ కారకం 2.57 కాగా, 8వ వేతన సంఘంలో ఇది 2.4, 3.0 మధ్య ఉంటుందని అంచనా. 2026-27 ఆర్థిక సంవత్సరంలో కూడా బకాయిలు అందుతాయని భావిస్తున్నారు.3. ఇప్పుడు పాన్-ఆధార్ లింక్ చేయడం తప్పనిసరి:జనవరి 1, 2026 నుండి చాలా బ్యాంకింగ్, ప్రభుత్వ సేవలకు పాన్, ఆధార్ లింక్ చేయడం తప్పనిసరి అవుతుంది. అలా చేయడంలో విఫలమైతే ఖాతా సంబంధిత సేవలు పరిమితం కావచ్చు లేదా నిలిపివేయవచ్చు.4. క్రెడిట్ స్కోర్ అప్‌డేట్‌లు ఇప్పుడు వేగం:క్రెడిట్ స్కోర్ అప్‌డేట్‌ల వేగాన్ని పెంచుతున్నారు. గతంలో స్కోర్ ప్రతి 15 రోజులకు అప్‌డేట్ అవుతుంది. ఇప్పుడు అది వారానికోసారి అప్‌డేట్ చేయవచ్చు. సకాలంలో చెల్లించడం వల్ల కలిగే ప్రయోజనాలు వేగంగా కనిపిస్తాయి. అలాగే రుణ ఆమోదం ప్రక్రియ మరింత ఖచ్చితమైనదిగా ఉంటుంది.5. ధరలు చౌకగా మారే అవకాశం.ఏకీకృత టారిఫ్ వ్యవస్థలో మార్పు గ్యాస్ ధరలపై ప్రభావం చూపవచ్చు. మీడియా నివేదికల ప్రకారం, కిలోపై భారీగానే తగ్గే అవకాశం ఉంది. కూడా తగ్గవచ్చు. ఇది వాహన యజమానులు, %వ్రా+% వినియోగదారులకు ప్రయోజనం చేకూరుస్తుంది.6. డిజిటల్ చెల్లింపులపై కఠినమైన నియమాలు:డిజిటల్ మోసాలను అరికట్టడానికి, , మొబైల్ నంబర్లు, బ్యాంక్ ఖాతాలకు సంబంధించిన నియమాలను కఠినతరం చేస్తారు. సిమ్ ధృవీకరణ, డిజిటల్ గుర్తింపుపై ప్రత్యేక దృష్టి ఉంటుంది. ఇది ఆన్‌లైన్ మోసాల కేసులను తగ్గిస్తుంది.7. సోషల్ మీడియాలో వయోపరిమితులకు సన్నాహాలు:16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా వాడకంపై వచ్చే ఏడాది ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను ప్రవేశపెట్టవచ్చని మీడియా నివేదికలు సూచిస్తున్నాయి. పిల్లల ఆన్‌లైన్ భద్రతను పెంచడానికి వయస్సు ధృవీకరణ, తల్లిదండ్రుల నియంత్రణలు వంటి లక్షణాలను తప్పనిసరి చేయవచ్చు.8. పెట్రోల్-డీజిల్ వాహనాలపై కొత్త పరిమితులు:కాలుష్యాన్ని నియంత్రించడానికి ప్రధాన నగరాల్లో పాత లేదా వాణిజ్య పెట్రోల్-డీజిల్ వాహనాలపై ఆంక్షలు పెరగవచ్చు. ఇది క్యాబ్‌లు, డెలివరీ సేవలు, లాజిస్టిక్స్ సేవలపై కూడా ప్రభావం చూపుతుంది.9. రైతుల కోసం అప్‌డేట్ నియమాలు:కొన్ని రాష్ట్రాల్లో వంటి పథకాల ప్రయోజనాలను పొందడానికి ఒక ప్రత్యేకమైన రైతు %×ణ% అవసరం కావచ్చు. పంట బీమా పథకంలో కూడా మార్పులు సాధ్యమే. అడవి జంతువుల వల్ల కలిగే నష్టాన్ని సకాలంలో నివేదించడం వల్ల కవరేజ్ లభిస్తుంది.10. గ్యాస్, ఇంధనం, పన్నులలో మార్పులు:ఎప్పటిలాగే , వాణిజ్య గ్యాస్, విమాన ఇంధన ధరలు జనవరి 1న సవరించబడే అవకాశం ఉంది. అదనంగా ముందుగా నింపిన కొత్త ఫారమ్ పన్ను దాఖలును సులభతరం చేస్తుంది. అయితే పరిశీలన, సమ్మతి మరింత కఠినంగా మారవచ్చు.

# మీ క్రెడిట్ కార్డును వాడుకోమని మీ ఫ్రెండ్‌కు ఇస్తున్నారా



ఇటీవలి ఆదాయపు పన్ను కేసు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది. ఒక చార్టర్డ్ అకౌంటెంట్ ఒక వ్యక్తి క్రెడిట్ కార్డ్ లావాదేవీ కోసం ఆదాయపు పన్ను నోటీసు అందుకున్నట్లు నివేదించారు. ఈ కేసులో తన క్రెడిట్ కార్డుపై రూ.50 లక్షలకు పైగా ఖర్చు చేసినప్పటికీ, అతను ఎప్పుడూ ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేయలేదు. దర్యాప్తులో అతను తన క్రెడిట్ కార్డుతో తన స్నేహితుల ఖర్చులకు డబ్బులు చెల్లిస్తున్నాడని తేలింది. కార్డ్ రివార్డులు, క్యాష్‌బ్యాక్ సంపాదించడానికి అతను ఇలా చేశాడు, దీనిని సాధారణంగా కార్డ్ రొటేషన్ అని పిలుస్తారు. అయితే వ్యవస్థ ఎటువంటి సంబంధిత ఆదాయం లేకుండా ఇంత పెద్ద ఖర్చును గుర్తించినప్పుడు, ఆదాయపు పన్ను శాఖ అనుమానం వ్యక్తం చేసి దర్యాప్తు కోసం విషయాన్ని తన కస్టడీలోకి తీసుకుంది. ఆ ఖర్చును సోర్స్ చేయలేదని భావించి ఆదాయపు పన్ను శాఖ డిమాండ్ నోటీసు జారీ చేసింది.ఈ రోజుల్లో క్రెడిట్ కార్డ్ చెల్లింపులకు సంబంధించిన ఈ నోటీసులు సర్వసాధారణం అవుతున్నాయి. సాధారణంగా కొనుగోళ్లపై రివార్డులుగా పొందిన డిస్కౌంట్‌లపై పన్ను ఉండదు, కానీ క్యాష్‌బ్యాక్ లేదా రివార్డులను డబ్బుగా మార్చి, విలువ ఒక సంవత్సరంలో రూ.50,000 దాటితే, అవి పన్నుకు లోబడి ఉండవచ్చు. ఆడిట్ సమయంలో క్రెడిట్ కార్డ్ స్టేట్‌మెంట్‌లను సమర్పించినప్పుడు, వాటిపై పెద్ద క్యాష్‌బ్యాక్‌లు కనిపించడం కూడా పన్ను ఆందోళనలను రేకెత్తిస్తుంది.ఈ రోజుల్లో క్రెడిట్ కార్డ్ చెల్లింపులకు సంబంధించిన ఈ నోటీసులు సర్వసాధారణం అవుతున్నాయి. సాధారణంగా కొనుగోళ్లపై రివార్డులుగా పొందిన డిస్కౌంట్‌లపై పన్ను ఉండదు, కానీ క్యాష్‌బ్యాక్ లేదా రివార్డులను డబ్బుగా మార్చి, విలువ ఒక సంవత్సరంలో రూ.50,000 దాటితే, అవి పన్నుకు లోబడి ఉండవచ్చు. ఆడిట్ సమయంలో క్రెడిట్ కార్డ్ స్టేట్‌మెంట్‌లను సమర్పించినప్పుడు, వాటిపై పెద్ద క్యాష్‌బ్యాక్‌లు కనిపించడం కూడా పన్ను ఆందోళనలను రేకెత్తిస్తుంది.ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 285 ప్రకారం.. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు సంవత్సరానికి రూ.10 లక్షలకు పైగా జరిగే పెద్ద లావాదేవీలను పన్ను శాఖకు నివేదించాలి. ఇందులో క్రెడిట్ కార్డ్ రూ.10 లక్షలకు పైగా జరిగే పెద్ద లావాదేవీలను పన్ను శాఖకు నివేదించాలి. ఇందులో క్రెడిట్ కార్డ్ చెల్లింపుల వివరాలు ఉంటాయి, ఖర్చు ప్రత్యేకతలు కాదు. దీని అర్థం మీరు స్నేహితుడికి చెల్లింపు చేసినప్పటికీ, అది మీ కి లింక్ చేయబడి ఉంటుంది. మీరు వేరే విధంగా నిరూపించకపోతే ఆ ఖర్చు మీదేనని శాఖ భావిస్తుంది.

# హద్దులు దాటిన అభిమానం



కోలీవుడ్ స్టార్ హీరో తమిళగ వెట్రి కజగం (టీవీకే) అధినేత దళపతి విజయ్ అభిమానుల అత్యుత్సాహంతో జారి కిందపడ్డారు. మలేసియాలో జరిగిన 'జన నాయగన్' ఆడియో లాంఛ్ అనతంర ఆదివారం రాత్రి మలేషియా నుంచి తిరిగి వచ్చిన విజయం చెన్నైకి వచ్చారు. అయితే విజయ్‌కి స్వాగతం పలికేందుకు చెన్నై విమానాశ్రయంకి భారీ సంఖ్యలో అభిమానులు పోటెత్తారు. పోలీసులు వారిని కంట్రోల్ చేసేందుకు ప్రయత్నించినప్పటికీ వారంతా ఒక్కసారిగా గుమికూడటంతో విజయ్ కిందపడ్డారు. ఇందుకు సంబంధించిన వీడియో దృశ్యాలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. ఈ వీడియో సెలబ్రిటీల భద్రత, బహిరంగ ప్రదేశాలలో అభిమానుల అత్యుత్సాహంపై మరోసారి చర్చకు దారి తీసింది. అసలేం జరిగిందం హీరో విజయ్ భారీ భద్రత నడుమ ఎయిర్ పోర్టు నుంచి బయటకు వస్తుండగా అధిక సంఖ్యలో అభిమానులు ఒక్కసారిగా ఆయన వద్దకు దూసుకువచ్చారు. విజయ్ కారు వద్దకు వెళ్తున్న సమయంలో అభిమానులు తోసుకుంటూ ముందుకు రావడంతో జారి కింద పడిపోయాడు. భద్రతా సిబ్బంది వెంటనే అతనికి సహాయం చేయడానికి పరుగెత్తారు. విజయ్‌ని పైకి లేపి, సురక్షితంగా కారులో ఎక్కించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నార%నిరుద్యోగులకు అలర్ట్.. రైల్వేలో 22,000 గ్రూప్ డి ఉద్యోగాలుడిసెంబర్ 27న కౌలాలంపూర్‌లో జరిగిన జననాయగన్ ఆడియో విడుదల కార్యక్రమానికి హాజరైన తర్వాత దళపతి విజయ్ మలేషియా నుంచి తిరిగి వచ్చారు. ఈ కార్యక్రమం వేలాది మంది అభిమానులను ఆకర్షించింది. అందుకు కారణం.. ఈ ఈవెంట్‌లో విజయ్ సినిమా నుంచి పూర్తిగా వైదొలుగుతున్నట్లు ప్రకటించడమే. ఇకపై ప్రజా జీవితానికి, రాజకీయాలకు పూర్తిగా అంకితం అవుతున్నానని చెప్పడంతో ఫ్యాన్స్ భావోద్వేగానికి గురయ్యారు. తాను సినిమాల్లోకి అడుగుపెట్టినప్పుడు ఇక్కడ ఒక చిన్న ఇసుక ఇల్లు కట్టుకోవాలని అనుకున్నానని, కానీ అభిమానులు తనకు రాజభవనం నిర్మించారని అన్నారు. అభిమానులు తనకు కోట నిర్మించడంలో సహాయం చేసారు. అందుకే తాను వారి తరపున నిలబడాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. నా కోసం అన్నీ వదులుకున్న అభిమానుల కోసం నేను సినిమానే వదులుకుంటున్నానని జననాయగన్ మువీ ఆడియో లాంచ్ ఈవెంట్‌లో విజయ్ ప్రకటించారు.

## ఆ స్టార్ హీరో సినిమాపై అక్కినేని కోడలి ప్రశంసల జల్లు



తెలుగమ్మాయే అయినా తన అందం, అభినయంతో నేషనల్ వైడ్ గా గుర్తింపు తెచ్చుకుంది శోభిత ధూళిపాళ్ల. హిందీ సినిమాలు, వెబ్ సిరీసుల్లో విభిన్నమైన పాత్రలు పోషించి బాగా పాపులర్ అయ్యింది. ఇదే క్రమంలో అక్కినేని అందగాడు నాగ చైతన్యతో ప్రేమలో పడింది. గతేడాది పెద్దల సమక్షంలో ఇద్దరూ పెళ్లిపీటలెక్కారు. వివాహం తర్వాత కొద్దిగా గ్యాప్ తీసుకున్న ఈ అందాల తార మళ్లీ సినిమాలతో బిజీగా ఉంటోంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే శోభిత తాజాగా ఇన్ స్టా గ్రామ్ స్టోరీస్ లో ఒక ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టింది. గత కొన్ని రోజులుగా ఇండియన్ బాక్సాఫీస్ ను షేక్ చేస్తోన్న ధురంధర్ సినిమాపై ప్రశంసల వర్షం కురిపించింది. 'వావ్.. వావ్.. వావ్. .ఉత్కంఠ భరితమైనది. మైండ్ బ్లోయింగ్. స్ఫూర్తిదాయకం. మిగతా వాటిలా కాదు. సుప్రీమ్!! ఆదిత్య, రణ్ వీర్ అదరగొట్టారు.. సారా అర్జున్ ఎంత ప్రతిభ, ఏం అందం' అని రాసు కొచ్చింది. చివరిలో తన పోస్టుకు సెల్యూట్ చేస్తున్న ఎమో జీలతో పాటు నమస్కారం చేస్తున్న, హార్ట్ సింబల్స్ ఎమో జీలను జోడించింది.ప్రస్తుతం శోభిత ధూళిపాళ్ల ఇన్ స్టా గ్రామ్ స్టోరీ కాస్త నెట్టింట వైరల్‌గా మారింది. దీన్ని చూసిన నెటిజన్లు భిన్న రకాలుగా స్పందిస్తున్నారు. కాగా ధురంధర్ సినిమా ఇప్పటికే రూ. 1000 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించింది. తద్వారా ఈ ఏడాది అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ సినిమా గా రికార్డుల కెక్కింది. అంతేకాదు మన దేశంలో అత్యధిక కలెక్షన్లు సాధించిన సినిమాల్లో టాప్ 9 స్థానాన్ని సొంతం చేసుకుంది. డిసెంబర్ 05న రిలీజైన ఈ సినిమాకు ఇప్పటికీ హౌస్ ఫుల్ కలెక్షన్లు వస్తున్నాయి. కాబట్టి రాబోయే రోజుల్లో ధురంధర్ దాటికి మరిన్ని బాక్సాఫీస్ రికార్డులు బద్దలైపోయే అవకాశముంది.

# సల్మాన్‌ఖాన్ బర్త్‌డే వేడుకల్లో 'పెద్ది' సందడి

బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ 60వ పుట్టినరోజు వేడుకలు గ్రాండ్‌గా జరిగాయి. ముంబై సమీపంలోని పన్వేల్ ఫామ్‌హౌస్‌లో నిర్వహించిన ఈ సెలబ్రేషన్స్‌కు బాలీవుడ్, టాలీవుడ్‌తో పాటు క్రీడా రంగానికి చెందిన పలువురు ప్రముఖులు హాజరై సందడి చేశారు. ఈ వేడుకలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సల్మాన్ పుట్టినరోజు వేడుకల్లో చరణ్ పాల్గొనడం అభిమానుల్లో భారీ ఉత్సాహాన్ని నింపింది. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.నీ మొగుడికి చూపించుకో.. మగాళ్లందరికీ ఎందుకు.. అనసూయపై రెచ్చిపోయిన కాంగ్రెస్ మహిళా నేతఈ సెలబ్రేషన్స్‌లో రామ్ చరణ్ సింపుల్ అయినా క్లాసీ లుక్‌లో అదరగొట్టారు. సాఫ్ట్ కలర్స్‌తో కూడిన క్లీన్ అవుట్‌ఫిట్‌లో నేచురల్ స్టైల్‌తో కనిపించిన చరణ్, తన స్వాగ్‌తో ఈవెంట్‌లో హైలైట్‌గా నిలిచారు. ముఖ్యంగా సల్మాన్ ఖాన్, రామ్ చరణ్, ఎంఎస్ ధోనీ, బాబీ డియోల్ కలిసి దిగిన ఫోటో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా మారింది. సినిమా, క్రికెట్ రంగాలకు చెందిన దిగ్గజాలు ఒకే ఫ్రేమ్‌లో కనిపించడంతో అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. "లెజండ్స్ ఇన్ వన్ ఫ్రేమ్" అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఆమె క్రెడిట్ నాకు అవసరం లేదు.. నటి ప్రగతి కామెంట్స్‌కు వేణుస్వామి కౌంటర్‌సల్మాన్ ఖాన్ స్వయంగా బైక్ నడుపుతూ ఫామ్‌హౌస్‌కు రావడం ఈ వేడుకలకు మరింత జోష్ తీసుకొచ్చింది. అలాగే చాలా రోజుల తర్వాత రామ్ చరణ్, ఎంఎస్ ధోనీ ఒకే వేదికపై కలిసి కనిపించడంతో ఈ ఈవెంట్ మరింత ప్రత్యేకంగా మారింది. సల్మాన్%-%చరణ్ మధ్య ఉన్న స్నేహబంధం ఈ వేడుకలో స్పష్టంగా కనిపించిందని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. మెగా ఫ్యామిలీతో సల్మాన్ ఖాన్‌కు ఉన్న సన్నిహిత సంబంధాలు మరోసారి హైలైట్ అయ్యాయి.ఇక సినిమాల విషయానికి వస్తే, రామ్ చరణ్ ప్రస్తుతం దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ సినిమాలో చరణ్ మాస్‌కు నచ్చే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నాడని గ్లింప్స్, పోస్టర్లని బట్టి చూస్తే తెలుస్తోంది. ఇప్పటికే విడుదలైన అప్‌డేట్స్ సినిమాపై భారీ అంచనాలు క్రియేట్ చేశాయి. దేశవ్యాప్తంగా ప్రేక్షకులు ఈ సినిమాపై ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ ఏడాది 'గేమ్ ఛేంజర్'తో నిరాశపరిచిన చరణ్ 'పెద్ది'తో పాన్ ఇండియా స్థాయిలో చరణ్ సత్తా చాటుతాడన్న నమ్మకం అభిమానుల్లో బలంగా కనిపిస్తోంది.



## ప్రభాస్ కంటే ముందు ఆ స్టార్ హీరోతో సినిమా చేయాల్సింది.



టాలీవుడ్ లో తక్కువ సమయంలోనే క్రేజ్ తెచ్చుకున్న దర్శకుల్లో మారుతి ఒకరు. ప్రస్తుతం ప్రభాస్ హీరోగా రాజా సాబ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు మారుతి. ఈ సినిమా జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రమోషన్స్ లో బిజీగా ఉన్నారు. ఈ క్రమంలోనే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు మారుతి. ఈ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేశారు. హీరోల ఇమేజ్ కంటే కథకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తానని, ప్రేక్షకుడిగా తాను ఒక హీరోని ఎలా చూడాలనుకుంటానో అదే సినిమాలో చూపిస్తానని.. ఈ విధానం కొందరికి నచ్చవచ్చు, కొందరికి నచ్చకపోవచ్చు అన్నారు మారుతి.తన విజయవంతమైన చిత్రం మహానుభావుడు వెనుక ఉన్న ఆలోచనను పంచుకున్నారు. 2012-13లో ఒక %రాజణ% ఉన్న వ్యక్తి వైరస్ కారణంగా ప్రేమలో ఎలా ఇబ్బంది పడతాడు అనే ఆలోచనతో మొదలైందని, అయితే ఆ తర్వాత కథను విలేజ్ నేపథ్యానికి మార్చి శర్వానంద్ మాస్ అప్పీల్‌ను పెంచడానికి ఉపయోగపడిందని అన్నారు మారుతి. సాయి ధరమ్ తేజ్ తో ప్రతిరోజు పండగే సినిమా గురించి మాట్లాడుతూ.. చిత్రలహరి తర్వాత ఫ్లాప్‌లతో సతమతమవుతున్న తేజ్ కు, ఆయన వ్యక్తిత్వానికి సరిపోయే మంచి ఫ్యామిలీ ఓరియెంటెడ్ కథ చెప్పాలని భావించి, ప్రతిరోజు పండగే పాయింట్‌ను చెప్పినట్లు తెలిపారు మారుతి. తేజ్ వ్యక్తిత్వం, ఇతరులను గౌరవించే స్వభావం, తన తండ్రి ఆసుపత్రిలో ఉన్నప్పుడు శర్వానంద్ చేసిన సహాయాన్ని గుర్తు చేసుకున్నారు మారుతి.పెద్ద హీరోలతో సినిమా చేయడానికి ఎక్కువ సమయం ఎందుకు తీసుకున్నారో మారుతి వివరించారు. మిడ్‌రేంజ్ హీరోలతో పనిచేసి, తనను స్థాయికి వెళ్లాలని భావించానని అన్నారు మారుతి. అల్లు అర్జున్ తో ఒక సినిమాకు సంబంధించిన ఫస్ట్ హాఫ్ నచ్చినప్పటికీ, సుకుమార్ పుష్ప ప్రాజెక్ట్ రావడంతో అది వాయిదా పడిందని, తాను వేచి ఉండకుండా వెంటనే ప్రతిరోజు పండగే కథతో ముందుకు వెళ్ళానని చెప్పారు. ఖాళీగా ఉండటం ఇష్టం లేదని, దివంగత దర్శకుడు కోడి రామకృష్ణగారిలా తాను ఎప్పుడూ పనిలోనే బిజీగా ఉంటానని అన్నారు . పక్కా కమర్షియల్ సినిమా గురించి మాట్లాడుతూ, ఫలితాలు ప్రతికూలంగా ఉన్నప్పుడు కేవలం ఒక్క రోజు మాత్రమే నిరుత్సాహం ఉంటుందని, కొత్త పాయింట్ దొరికిన వెంటనే తిరిగి శక్తి వస్తుందని అన్నారు మారుతి. ముఖ్యంగా సినిమా సెకండ్ ఆఫ్, క్లైమాక్స్ పై పూర్తి అవగాహన లేకుండా షూటింగ్‌కు వెళ్లడం అనేక సమస్యలకు దారితీస్తుందని, తన గత చిత్రాలైన బాబు బంగారం, కొత్త జంట, శైలజారెడ్డి అల్లుడు, పక్కా కమర్షియల్ ల విషయంలో ఇలాంటి పొరపాట్లు జరిగాయని అన్నారు మారుతి.

## వెజిటేరియన్‌గా మారిన గ్లామర్ డాల్

అయితే ఈ ముద్దుగుమ్మ ఇటీవలే తన జీవనశైలిలో ఒక కీలక మార్పు చేసుకుంది. గతంలో మాంసాహారం ఇష్టపడే ఈ భామ, ఇప్పుడు పూర్తిగా శాకాహారిగా మారిపోయింది. కేవలం మొక్కల ఆధారిత ఆహారాన్ని మాత్రమే తీసుకుంటున్నట్లు ప్రకటించింది. ఈ మార్పు వల్ల తన శరీరంలో కొన్ని ఆశ్చర్యకరమైన, వింతైన మార్పులు చోటు చేసుకున్నాయని ఆమె వెల్లడించింది.ఆ వింత మార్పులు ఏంటి?జాక్వెలిన్ ఫెర్నాండెజ్ తాజా ఇంటర్వ్యూలో వెల్లడించిన వివరాల ప్రకారం.. ఆమె వెజిటేరియన్‌గా మారిన తర్వాత తన ఆరోగ్య సమస్యలన్నీ మాయమయ్యాయి. ముఖ్యంగా చాలా ఏళ్లుగా ఆమెను వేధిస్తున్న 'అడల్ట్ ఆక్నే' (పెద్దవారిలో వచ్చే మొటిమలు) సమస్య పూర్తిగా తగ్గిపోయింది. ఎప్పుడూ చర్మంపై వచ్చే మొటిమలతో ఇబ్బంది పడే ఆమెకు, శాకాహారం ఒక వరంగా మారిందని తెలిపింది. ఇక రెండో మార్పు ఏంటంటే, ఆమె బరువులో హెచ్చుతగ్గులు ఆగిపోయాయి. సాధారణంగా చాలామందికి బరువు అప్పుడప్పుడు పెరగడం, తగ్గడం జరుగుతుంటుంది. కానీ శాకాహారిగా మారిన తర్వాత ఆమె బరువు స్థిరంగా ఉంటోందని చెప్పింది ఈ బ్యూటీ.ప్రోటీన్ కోసం ఏం తింటున్నారంటే..కేవలం మొటిమలే కాకుండా, కడుపు ఉబ్బరం సమస్య నుంచి కూడా ఆమెకు విముక్తి లభించింది. చాలామంది శాకాహారులుగా మారితే శరీరానికి కావాల్సిన ప్రోటీన్ అందదని భావిస్తుంటారు. కానీ ఈ బ్యూటీ ఆ వాదనను కొట్టిపారేసింది. బీన్స్, టోఫు, వివిధ రకాల కూరగాయల ద్వారా తనకు కావాల్సిన ప్రోటీన్ పుష్కలంగా అందుతుందని ఆమె పేర్కొంది. ఒకవేళ అదనపు ప్రోటీన్ అవసరమైతే వీగన్ ప్రోటీన్ షేక్స్ తీసుకుంటానని స్పష్టం చేసింది.జిమ్ లో కఠినమైన వర్కౌట్లు చేసే ఆమెకు ఈ ప్లాంట్ బేస్డ్ డైట్ ఎంతో శక్తిని ఇస్తోందట. ప్రస్తుతం ఈ గ్లామర్ క్వీన్ చేస్తున్న వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కేవలం ఆహారపు అలవాట్లు మార్చుకోవడం వల్ల చర్మ సౌందర్యం, ఆరోగ్యం మెరుగుపడుతుందని ఆమె నిరూపించింది. శాకాహారం వైపు అడుగులు వేయాలనుకునే వారికి ఆమె ఒక గొప్ప స్ఫూర్తిగా నిలుస్తోంది. తన అనుభవాలను పంచుకుంటూ, వెజిటేరియన్ లైఫ్ స్టైల్ వల్ల తన జీవితం ఎంత హాయిగా సాగుతుందో వివరించింది.



## సందీప్ కిషన్ బంపరాఫర్



క్రిస్మస్ సందర్భంగా తెలుగులో చాలా సినిమాలు రిలీజయ్యాయి. రోషన్ ఛాంపియన్, ఆది సాయి కుమార్ శంభాల, శివాజీ దండోరా, ఈషా, పతంగ్, బ్యాడ్ గర్ల్స్, పతంగ్ ఇలా దాదాపు అరడజను సినిమాలు ఇప్పుడు థియేటర్లలో సందడి చేస్తున్నాయి. దాదాపు అన్ని సినిమాలకు పాజిటివ్ రెస్పాన్స్ రావడంతో ఈ చిత్రాలకు బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లే వస్తున్నాయి. అయితే ఇందులో పతంగ్ మూవీ చాలా డిఫరెంట్ గా ఉంది. హైదరాబాద్ పాతబస్తీ సంస్కృతిని, గాలిపటాల పండుగ నేపథ్యంలో సాగే ఈ సినిమా యూత్ ను బాగా ఆకట్టుకుంటోంది. ఫ్యామిలీ ఆడియెన్స్ కూడా ఈ సినిమా కోసం థియేటర్లకు వస్తున్నారు. ఈ నేపథ్యంలో చిన్న సినిమా అయిన పతంగ్ ను మరింత ప్రమోట్ చేసేందుకు టాలీవుడ్ హీరో సందీప్ కిషన్ ముందుకొచ్చాడు. ఈ మూవీ చూసే వారికోసం ఒక బంపర్ ఆఫర్ ప్రకటించారు. అదేంటంటే.. పతంగ్ చూసేందుకు తానే స్వయంగా 500 టిక్కెట్లను ఉచితంగా ఇస్తున్నట్లు వెల్లడించాడు.ఉచిత టికెట్లత పాటు మూవీ లవర్స్ కు మరో ఆఫర్ కూడా ఇచ్చాడు సందీప్. అదేంటంటే.. సినిమా చూసిన ఆడియెన్స్ కడుపునిండా భోజనం చేసేందుకు ఒక మంచి అవకాశం ఇచ్చాడు.. 'పతంగ్' సినిమా టికెట్ చూపించిన వారికి తెలుగు రాష్ట్రాల్లోని అతడి ప్రసిద్ధ 'వివాహ భోజనంబు' రెస్టారెంట్లలో బిల్లుపై 20 శాతం ఫ్లాట్ డిస్కౌంట్ లభించనున్నట్లు తెలిపాడు. సినిమా చూసిన ప్రేక్షకులు ఫిజికల్ టికెట్ లేదా ఆన్‌లైన్ బుకింగ్ స్క్రీన్ షాట్ చూపిస్తే చాలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు.

Publisher, Owner And Editor Boddupally Mallaiah 3-62, Yendabetla, Nagarkurnool, Telangan - 509209,
Printer, Gundur Shyam , Shyam Agencies Telkapally(M), Telangana 509385. Published 2-48/1 Near Hanuman Temple, Telkapally(M) Dist.Nagarkurnool, Telangana 509385.
Ph 9441946907, Email : nijamenijayithi@gmail.com Website : nijamenijayithi.com